


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 257 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 22 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :257 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE FRI 22 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్...

### భాస్కర్ అవార్డు గ్యారంటీ: నారా లోకేష్



- తల్లిని, చెల్లిని తరిమేసి బాబాయిని లేపేసిన వ్యక్తి జగన్ అంటూ లోకేష్ ఫైర్
- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి అని తీవ్ర విమర్శ
- 2029లోపు కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తామని హామీ
- కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ఫేక్ ఖాతాలతో కుట్ర
- గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉంటూ సంక్షేమ, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

- మిగతా 7లో






జగన్‌పై మంత్రి నాదెండ్ల ఫైర్..

## అన్ని విమర్శలకు ఘాటు కౌంటర్

- దీపం పథకంపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నాదెండ్ల ఆరోపణ
- మధ్యాహ్న భోజనం బియ్యంపై విమర్శలు అవగాహనారాహిత్యంతో చేసినవేనని వ్యాఖ్య
- స్పెషల్ ఫ్లైట్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు.. రూ.222 కోట్లు ఖర్చు చేశారని విమర్శ
- 5 కిలోమీటర్ల దూరం కోసం హెలికాప్టర్ వాడిన ఘనత జగన్‌దేనని ఎద్దేవా
- అమరావతి రైతుల త్యాగాన్ని గుర్తించకుండా సీఎంపై వ్యాఖ్యలు సరికాదని ఖండన

- మిగతా 7లో






## 'స్త్రీ శక్తి' థీమ్‌తో 'మహానాడు-2026'...

### పండుగలా జరపాలన్న చంద్రబాబు

- ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ నిర్ణయం
- మొత్తం 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరో సమావేశంలో తీర్మానం
- మహానాడును పండుగలా జరపాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు
- ఇంధన పొదుపులో భాగంగా వర్చువల్‌గా జరిగిన పొలిట్ బ్యూరో సమావేశం
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించాలని ఆదేశం


- మిగతా 7లో

48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో

## రాళ్లు పగిలే ఎండ!

- నిప్పుల కొలిమిలా ఏపీ
- పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత
- పలు జిల్లాల్లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా నమోదు
- వచ్చే సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరిక

- మిగతా 7లో



## ఎబోలా కలకలం.. భారత్-ఆఫ్రికా శిఖరాగ్ర సదస్సు వాయిదా!

- విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో చర్చించి నిర్ణయం
- ఆఫ్రికా కూటమితో సంప్రదింపులు
- డీఆర్‌సీ, ఉగాండాలో అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ



ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ఎబోలా వైరస్ కలకలం రేపుతుండటంతో ఢిల్లీలో జరగాల్సిన నాలుగో 'భారత్–ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. మే 28 నుంచి 31 వరకు జరగాల్సిన ఈ సదస్సును ప్రస్తుత ప్రజారోగ్య పరిస్థితుల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా దేశాల్లో

- మిగతా 7లో

ఎయిరిండియా విమానంలో 179 మంది..

## త్రుటిలో తప్పిన ప్రమాదం!

- బెంగళూరులో రన్‌వేను తాకిన విమానం తోక
- గాలి అలల ఉద్ధృతికి తప్పిన బ్యాలెన్స్
- ప్రయాణికులు సురక్షితం
- విమానం నిలిపివేత
- దర్యాప్తు ప్రారంభించిన డీజీసీఏ

ఢిల్లీ నుంచి బెంగళూరు వచ్చిన ఎయిరిండియా విమానానికి ల్యాండింగ్ సమయంలో త్రుటిలో ప్రమాదం తప్పింది. రన్‌వేపై దిగుతున్న తరుణంలో దాని వెనుక భాగం (తోక) భూమిని బలంగా తాకింది. అయితే పైలట్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో అంతా సురక్షితంగా బయటపడ్డారు.



- మిగతా 7లో

## ఎడిటర్ వ్యూ

## భూమా మౌనికకు దారేది...

భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయం అని తేలిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా సినీ నటుడు ఆమె భర్త మంచు మనోజ్ వెల్లడించారు. భూమా మౌనికా రెడ్డికి రాజకీయాలు కొత్త కాదనిఆయన చెప్పుకొచ్చారు. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారు అని మనోజ్ సంచలన ప్రకటన చేశారు. దీంతో రాయల సీమ రాజకీయాలతో పాటు కర్నూల్ ఆళ్ళ రాజకీయాల్లో కొత్త చర్చ వేడిగా వాడిగా రాజుకుంటోందివిషయానికి వస్తే భూమా కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఎంతటి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో అందరికీతెలిసిందే. రాజకీయంగా ఆ కుటుంబం జిల్లాలో కీలక పాత్ర పోషించింది. భూమా నాగిరెడ్డి శోభా నాగిరెడ్డి దంపతులు రాజకీయాల్లో తమదైన శైలిలో ప్రాధాన్యతతో కూడిన పాత్ర పోషించారు. వారు దివంగతులుకావడంతో ఆ కుటుంబంలో బిడ్డలు ఇపుడు రాజకీయంగా తమ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు. ఇప్పటికే భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా రంగ ప్రవేశం చేసినఅఖిల ప్రియ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు..గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆళ్ళగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా టీడీపీ తరపున ఉంటూ గట్టి పట్టు సాధించారుఇదిలాఉంటే భూమా నాగిరెడ్డి దంపతుల రెండవ కుమార్తె మౌనిక రెడ్డి ఇప్పుడు రాజకీయాల వైపు చాలా ఆసక్తిగా చూస్తున్నారు అని అంటున్నారు. మంచు మనోజ్ ఈ విషయాని ధృవీకరించడంతో పాటు మౌనికా రెడ్డిది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనిక రెడ్డి రాజకీయానికి తెర లేచినట్లు అయింది. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు ఒక సోదరుడు రాజకీయ వారసత్వం విషయంలోపోటీ పడే పరిస్థితి వచ్చిందా అన్న చర్చ కూడా ఉంది. అయితే అఖిలప్రియకు గతంలో మౌనికా రెడ్డి రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయం వెనక ఉన్నారు. ఇక వారి సోదరుడు జగద్విఖ్యాత రెడ్డికూడా అఖిలప్రియ వెంట ఉన్నారు. మౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారి ఏ వైపు అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. ఇక భూమా మౌనిక రెడ్డి రాజకీయంగా తన సొంత దారిలో వెళ్తారా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆమెకు మంచు మనోజ్ పూర్తి మద్దతుగా నిలుస్తారని చెబుతున్నారు. ఇప్పటికే సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ దంపతులు ప్రజల మన్నన పొందుతున్నారు. రాజకీయాలు పట్ల ఆసక్తి కూడాఉన్నట్లుగా ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశం మీద తాజాగా కీలక వ్యాఖ్యలే చేశారు. దాంతో ఆమె ఎక్కడి నుంచి పోటీచేస్తారు, ఏది పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయిఇక భూమా కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోనూ వైసిపితోనూ ప్రజా రాజ్యంతోనూ సంబంధాలుఉన్నాయి. భూమా దంపతులు ఈ మూడు పార్టీల నుంచి ప్రజా ప్రతినిదులు అయ్యారు. దాంతో తెలుగుదేశంలో అక్క అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలుచూసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. ప్రజారాజ్యంలో భూమా దంపతులు పనిచేసిన కారణంగా జనసేనలో ఏమైనా అవకాశం సంపాదించి అక్కడ నుంచి పోటీ చేస్తారా అన్నది కూడా మరొకచర్చగా ఉంది. ఏది ఏమైనా భూమా మౌనిక రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం మాత్రం కర్నూలు జిల్లా రాజకీయాల్లో కొత్తగా సంచలన కలిగించే అవకాశం ఉంది. అక్క చెల్లెలు ఇద్దరూ సర్దుబాటు రాజకీయంగాముందుకు సాగుతారా లేక ఎదురు బొదురు నిలిచి పోటీ చేస్తారా, అది కూడా వేరు వేరు పార్టీ నుంచి రాజకీయంగా ముందుకు వస్తారా అన్నది సైతం చూడాల్సి ఉంది. భూమా కుటుంబ వారసత్వం ఎవరిదిఅన్న ప్రశ్నకు జవాబుగా అఖిల ప్రియా ఉన్నారు. మరి పోటీగా మౌనిక రెడ్డి వస్తే మాత్రం రాజకీయం ఆళ్లగడ్డ నుంచి కర్నూలు జిల్లా వరకు రసకందాయంలో పడే అవకాశం ఉందని చెప్పక తప్పదు.

# ఈ ముసుగు ఎవరిది

**"కొద్ది ఏళ్లలో సాధారణ జీవితం నుంచి కోట్ల ఆస్తులు, విలాసవంతమైన కాన్వాయ్‌లు, భారీ ఖర్చుల దాకా ఎదిగిన కంబాల శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద చర్చగా మారింది. ఆధ్యాత్మిక సేవల వెనుక ఆర్థిక సామ్రాజ్యమా..? రాజకీయ అండా..? లేక మరేదైనా రహస్య ఫార్ములానా..? అన్న ప్రశ్నలకు సమాధానాలు కోరుతూ ప్రజలు దర్యాప్తు సంస్థల వైపు చూస్తున్నారు."**

**పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ నెట్ వర్క్**
**తూర్పుగోదావరి జిల్లా నుంచి మే 21:**




కొద్ది సంవత్సరాల వ్యవధిలో ఆధ్యాత్మిక వేదికల నుంచి ప్రభావవంతమైన వ్యక్తిగా ఎదిగిన కంబాల శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు మరింత చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఆయన ఆర్థిక ఎదుగుదల, పేర్ల వివాదం, రాజకీయ సంబంధాలపై అనేక ప్రశ్నలు తలెత్తగా... ఇప్పుడు అసలు చర్చ అంతా ఆస్తులు, ఆర్థిక వనరులు, ఖర్చుల చుట్టూనే తిరుగుతోంది.

స్థానిక వర్గాలు చెబుతున్న వివరాల ప్రకారం... గత కొంతకాలంగా భారీ స్థాయిలో ఆస్తుల కొనుగోళ్లు జరిగాయనే ప్రచారం వేగంగా సాగుతోంది. పలు ప్రాంతాల్లో భూముల కొనుగోళ్లు, నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు, విలాసవంతమైన వాహనాల వినియోగం... ఇవన్నీ ప్రజల్లో అనుమానాలకు దారితీస్తున్నాయి.

**ఆస్తులు ఎక్కడ..? ఎవరి పేర్లపై..?**

ప్రస్తుతం ప్రజల్లో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న ఇదే.
ఏ ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేశారు..?
ఆ స్థలాల మార్కెట్ విలువ ఎంత..?
ఎవరి పేర్లపై రిజిస్ట్రేషన్లు జరిగాయి..?
బినామీ పేర్లతో ఆస్తులు ఉన్నాయా..?
అధికారిక రికార్డుల్లో ఇవి ప్రతిబింబిస్తున్నాయా..?
అనే ప్రశ్నలు సామాజిక వర్గాల్లో చర్చకు దారి తీస్తున్నాయి.
భారీ నిర్మాణాల వెనుక నిధులు ఎవరివి..?
కొన్ని ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న భవనాలపై కూడా ఇప్పుడు చర్చ మొదలైంది. ఆ నిర్మాణాలకు వినియోగిస్తున్న నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయన్నది స్థానికుల ప్రశ్న.

**ఆధ్యాత్మిక సేవల పేరుతో వచ్చిన విరాళాలా..?**

వ్యాపార ఆదాయమా..?
లేదా మరేదైనా మార్గాల్లో వచ్చిన డబ్బా..?
అన్న అంశాలపై ప్రజలు స్పష్టత కోరుతున్నారు.
విలాసవంతమైన జీవనశైలిపై సందేహాలు
కొద్ది సంవత్సరాల క్రితం సాధారణ జీవితం గడిపిన వ్యక్తి... ఇప్పుడు ఖరీదైన హోటళ్లలో బస చేయడం, విలాసవంతమైన వాహనాల్లో కాన్వాయ్‌లతో తిరగడం, భారీ స్థాయిలో ఖర్చులు చేయడం స్థానిక ప్రజల్లో అనేక ప్రశ్నలకు దారి తీసింది.
"ఈ స్థాయి ఖర్చులకు అధికారిక ఆదాయ వనరులు ఏమిటి..?" అన్న చర్చ ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**విరాళాల లావాదేవీలు అధికారికమేనా..?**

భారీ మొత్తాల్లో విరాళాలు ఇస్తున్నారనే ప్రచారం నేపథ్యంలో ఆ నిధుల లావాదేవీలు అధికారికంగా జరుగుతున్నాయా..? అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.
ట్రస్ట్ ఖాతాల ద్వారా నిధులు వెళ్తున్నాయా..?
ఆదాయ పన్ను రికార్డుల్లో నమోదు అయ్యాయా..?
లబ్ధిదారుల వివరాలు ఉన్నాయా..?
నగదు లావాదేవీలు జరుగుతున్నాయా..?
అనే అంశాలపై ప్రజలు సమాధానాలు కోరుతున్నారు.
దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాలా..?
ప్రస్తుతం సామాజిక వర్గాలు, స్థానిక ప్రజలు కోరుతున్నది ఒక్కటే... సంబంధిత శాఖలు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని.
ఆదాయపు పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇతర దర్యాప్తు సంస్థలు ఈ అంశంపై దృష్టి పెట్టాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.
బేతాళ ప్రశ్నలకు సమాధానం చెప్పే విక్రమార్కుడు వస్తాడా..?
బేతాళ కథల్లో బేతాళుడు వేసిన ప్రశ్నలకు విక్రమార్కుడు సమాధానాలు చెప్పినట్టే...
ఈ ప్రజా జీవితంలో ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే నాయకుడు వస్తాడా..?
"ఈ వ్యవహారాలన్నింటిపై పూర్తి నిజాలు బయటకు వస్తాయా..?"
లేక "చిదంబర రహస్యంలా మిగిలిపోతుందా..?"
అన్నది ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ప్రస్తుతం జరుగుతున్న "కంబాల వ్యవహారం"పై పూర్తి స్థాయి విచారణ జరపాలని నిఘా సంస్థలు, ఆర్థిక దర్యాప్తు సంస్థలు స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఎపిసోడ్ -- 5 లో...**
**"కంబాల కోట్ల వెనక ఫార్ములా ఏంటి..?"**
**తృణప్రాయంగా ఖర్చు చేస్తున్న డబ్బు వెనుక అధికారిక లెక్కలున్నాయా..?**
**లేక "కాకి లెక్కలు" నడుస్తున్నాయా..?**
**ఫార్మాసిటీ.. వ్యాపార సంబంధాలు.. రాజకీయ అండ.. ఏది అసలు బలం..?**
**బిజెపి రాష్ట్ర అధిష్టానం ఏం చెబుతుంది..?**

# "మగువకే బాదంపప్పు గులామ్..?"

**గూడెంలో రియల్ ఎస్టేట్ డీల్స్, హనీ ట్రాప్ ఆరోపణలు, కోడిపందాల కేంద్రాలు, గెస్ట్ హౌస్‌లలో పేకాట క్లబ్బులు, రాజకీయ నాయకులతో రహస్య భేటీలు... ఇవన్నీ ఒకే నెట్‌వర్క్‌కు సంబంధించినవేనా..? "బాదంపప్పు -- కాలనాగు" వ్యవహారాల వెనుక ఇద్దరు కీలక బ్రోకర్లు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం బయటకు రావడంతో తాడేపల్లిగూడెంలో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. ముఖ్యంగా ఏసీబీ రైడ్ తర్వాత జరిగిన పరిణామాలు ఈ కథను మరింత సస్పెన్స్ థ్రిల్లర్‌గా మారుస్తున్నాయి.**

**గూడెం అండర్‌గ్రౌండ్ సెటిల్మెంట్ నెట్‌వర్క్ వెనుక ఇద్దరు 'డాన్'లు ఎవరు..?**

**ఎడిటర్, పెన్ పవర్ । తాడేపల్లిగూడెం**




తాడేపల్లిగూడెం...
బయటకు చూస్తే ప్రశాంత పట్టణం...
లోపలికి వెళ్తే రాజకీయాలు...
రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లు...
పోలీస్ లింకులు...
జూదం...
**కోడిపందాలు...**

ఇలా ఒక "అండర్‌గ్రౌండ్ సామ్రాజ్యం" నడుస్తోందన్న ఆరోపణలు ఇప్పుడు స్థానికంగా హాట్ టాపిక్‌గా మారాయి.
ఇప్పటికే "బాదంపప్పు -- కాలనాగు -- చైతన్యం" వ్యవహారాలపై వరుస కథనాలు బయటకు వస్తుండగా...
ఇప్పుడు ఆ నెట్‌వర్క్ వెనుక ఇద్దరు కీలక బ్రోకర్ల పేర్లు గూడెంలో సంచలనంగా మారాయి.
స్థానికులు చెబుతున్న ప్రకారం---
"గూడెంలో ఏ డీల్ జరిగినా... ఆ ఇద్దరి నీడ తప్పదట..."
రియల్ ఎస్టేట్ దందాలో కింగ్ ఎవరు..?
స్థానికంగా రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లలో కీలక పాత్ర పోషించే ఓ వ్యక్తి పేరు ఇప్పుడు గూడెంలో బలంగా వినిపిస్తోంది.
భూముల వివాదాలు...
రిజిస్ట్రేషన్ సమస్యలు...
సెటిల్మెంట్ ఒప్పందాలు...
ఏ వ్యవహారం జరిగినా...
"అతడే ఫైనల్ బ్రోకర్..."
అనే టాక్ వినిపిస్తోందట.
కానీ...

**ఈ కథలో అసలు సంచలన కోణం మరొకటి.**

స్థానికంగా వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం–
బాదంపప్పు – కాలనాగు దగ్గర అమ్మాయిలను కూడా ప్రభావం కోసం ఉపయోగించేవారట..!
ఈ ఆరోపణ ఇప్పుడు తాడేపల్లిగూడెంలో తీవ్ర చర్చకు దారి తీసింది.
ఇది కేవలం గుసగుసలా..?
లేక నిజంగా "హనీ ట్రాప్ నెట్‌వర్క్" నడిచిందా..?
అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
జూదం -- కోడిపందాల డాన్ ఎవరు..?
ఈ నెట్‌వర్క్‌లో మరో కీలక వ్యక్తి పేరు కూడా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**స్థానికుల వాదన ప్రకారం---**

ఆ వ్యక్తి తన పొలంలోనే సంవత్సరమంతా కోడిపందాలు నిర్వహిస్తాడట.

**365 రోజులు అక్కడ పందేల వాతావరణమే ఉంటుందట..!**

రాత్రి వేళల్లో అక్కడికి వచ్చే కార్లు...
రహస్య సమావేశాలు...
లక్షల్లో తిరిగే నగదు...
ఇవన్నీ ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.
గెస్ట్ హౌస్‌లో పేకాట క్లబ్బా..?
స్థానికంగా వినిపిస్తున్న మరో ఆరోపణ మరింత సంచలనంగా మారింది.
ఆ వ్యక్తికి చెందిన గెస్ట్ హౌస్‌లో...
నిత్యం పేకాట క్లబ్ నిర్వహిస్తారన్న పబ్లిక్ టాక్ ఇప్పుడు గూడెంలో వైరల్ అవుతోంది..!
లోపల జరిగే డీల్స్...
రాత్రి సమావేశాలు...
పెద్దల రాకపోకలు...
ఇవి అన్నీ ఇప్పుడు అనుమానాలకు తావిస్తున్నాయి.
ఏసీబీ రైడ్ రోజు -- 200 మంది సమీకరణం..?
కాలనాగు ఏసీబీ రైడ్‌లో చిక్కుకున్న రోజు...
గూడెంలో ఒక్కసారిగా భారీ హడావిడి మొదలైందట.

**స్థానికుల వాదన ప్రకారం–**

ఈ ఇద్దరు బ్రోకర్ల ఆధ్వర్యంలోనే సుమారు 200 మంది వరకు సమీకరించారట..!
స్టేషన్ చుట్టూ జనసమూహం...
రాజకీయ చర్చలు...
ఫోన్ల రాకపోకలు...
ఇవన్నీ ఒక్కసారిగా పెరిగిపోయాయని చెబుతున్నారు.
నిఘా వర్గాలకే సమాచారం లీక్ అయ్యిందా..?
ఈ వ్యవహారంలో మరో కీలక అంశం ఇప్పుడు బయటకు వస్తోంది.
పోలీసు నిఘా వర్గాల నుంచే సమాచారం పై అధికారులకు చేరిందన్న ప్రచారం జరుగుతోంది.
అంటే...
ఈ నెట్‌వర్క్ ప్రభావం పోలీస్ వ్యవస్థలో ఎంత లోతుగా ఉందో ఊహించుకోవచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు.
మినిస్టర్‌ను హుటాహుటిన కలిసిన టౌన్ అధికారులు..?
ఈ కథలో ఇప్పుడు మరో రాజకీయ ట్విస్ట్ బయటకు వస్తోంది.

**స్థానికుల గుసగుసల ప్రకారం---**

ఈ ఇద్దరు బ్రోకర్ల ఆధ్వర్యంలో...
తాడేపల్లిగూడెంలో ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడితో కలిసి...
అదే పార్టీకి చెందిన ఓ మినిస్టర్‌ను టౌన్ పోలీస్ అధికారులు హుటాహుటిన కలిశారట..!
ఆ భేటీ ఎందుకు జరిగింది..?
ఏం చర్చ జరిగింది..?
ఎవరిని కాపాడేందుకు ఆ ప్రయత్నాలు జరిగాయి..?
అన్న ప్రశ్నలు ఇప్పుడు గూడెంలో హాట్ టాపిక్‌గా మారాయి.
క్లైమాక్స్
తాడేపల్లిగూడెంలో ఇప్పుడు ఒక్కటే చర్చ---
బాదంపప్పు...
కాలనాగు...
చైతన్యం...
రియల్ ఎస్టేట్ బ్రోకర్లు...
జూదం డాన్‌లు...
రాజకీయ లింకులు...
ఇవి అన్నీ ఒకే నెట్‌వర్క్ భాగాలా..?
రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లు...
అమ్మాయిల ఎరలు...
కోడిపందాలు...
పేకాట క్లబ్బులు...
రాజకీయ భేటీలు...
ఇది కేవలం ప్రచారమా..?
లేక నిజంగానే గూడెంలో ఒక భారీ "అండర్‌గ్రౌండ్ సెటిల్మెంట్ సామ్రాజ్యం" నడిచిందా..?
ఇప్పుడు ప్రజల్లో ఒక్కటే ప్రశ్న---
"బాదంపప్పు" వెనుక ఉన్న అసలు రాజకీయ -- సెటిల్మెంట్ మాఫియా ఎంత పెద్దది..?

**ఎపిసోడ్ -9 లో**
**ఎమ్మార్వో ఆఫీస్, మున్సిపల్ ఆఫీస్ లలో ఉన్న ఇంటర్నల్ లింక్స్ ఏమిటి..?**
**పెన్ పవర్ దర్యాప్తు కొనసాగుతుంది..**

# సామాజిక సేవల్లో యువత భాగస్వామ్యం కావాలి




**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సహకారంతో గిద్దలూరు పరిధిలోని సంజీవన అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజనం చేయుటకు అవసరమగు కంచాలు చల్లటి మజ్జిగ పాకెట్స్ బ్రెడ్స్ పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రభుత్వ ఉపాధ్యాయులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజ సేవవల్ల మనసుకు ఆనందం తృప్తి మంచి పేరు గౌరవం వస్తుందని ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాం, మానవత్వం దయ గుణాలు పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలోఆశ్రమ నిర్వాహకుడు రాజశేఖర్ సభ్యులు రత్నం సిద్దయ్య నరేంద్ర రెడ్డి శోభారాణి రఘునాథ్ పీరయ్య భార్గవ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

**పెన్ పవర్**
MARKAPURAM మార్కాపురం
**మార్కాపురం - ప్రకాశం**



# నిప్పుల కొలిమిలా ఎండ

### -సూర్యుడు విధించిన కర్ఫ్యూ

### -వీధులన్ని నిర్మానుష్యం -ఉక్కపోతతో ప్రజలు విలవిల

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మే 21:**

ప్రకాశం జిల్లాలో ఎండలు నిప్పుల కొలిమిలా మండిపోతున్నాయి. ఉదయం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. వేడిగాలులు తీవ్రంగా వీచడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఎండల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడంతో నీటి సమస్య మరింత పెరిగింది. విద్యుత్ కోతలు ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఉక్కపోత కారణంగా రాత్రివేళల్లో కూడా ఉపశమనం లేక ప్రజలు అల్లాడుతున్నారు. వ్యాపారులు కూడా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. మధ్యాహ్నం వేళ ప్రజలు బయటకు రాకపోవడంతో దుకాణాలు వెలవెలబోతున్నాయి. ఆటో డ్రైవర్లు, కూలీలు, చిరు వ్యాపారులు ఎండ తీవ్రత వల్ల పనులు చేయలేక ఆదాయం కోల్పోతున్నారు. వైద్యులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య బయటకు వెళ్లొద్దని, ఎక్కువగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు తీసుకోవాలని చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలని, ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం మండుతున్న ఎండలు ప్రజలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం...

### ఐటివరంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం -రాష్ట్రంలో రెండేళ్లలో 200 సబ్‌స్టేషన్లు పూర్తి

### ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి రూ.32 కోట్లతో 2260 సోలార్ కనెక్షన్లు

### త్వరలో ఏఈలు, లైన్‌మెన్ పోస్టుల భర్తీ -మంత్రి గొట్టిపాటి రవికుమార్






**పుల్లల చెరువు, పెన్ పవర్ మే 21**

రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రాష్ట్ర వ్యాప్తంగా 200 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. పుల్లల చెరువు మండలం ఐటివరం గ్రామంలో రూ.3.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ ఎం. విజయసునీత, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తమల అశోక్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న లోవోల్టేజ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కొత్త సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రూ.32 కోట్ల వ్యయంతో 2260 సోలార్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గడమే కాకుండా స్వయం విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కలుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ పొదుపుకూ ఈ పథకం దోహదపడుతుందని వివరించారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న సిబ్బంది సమస్యను కూడా ప్రభుత్వం గుర్తించిందని, త్వరలోనే ఏఈలు, లైన్‌మెన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. విద్యుత్ శాఖను సాంకేతికంగా మరింత బలోపేతం చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను కూడా ప్రభుత్వం వేగవంతం చేసిందని, త్వరలోనే ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కలను సాకారం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అంతకుముందు దోర్నాల మండలం చినగుడిపాడు గ్రామంలో పీఎం సూర్య ఘర్ సోలార్ పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు, డీఈ నాగేశ్వరరావు, పుల్లల చెరువు టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్, మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎండ తీవ్రత ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు

# సమన్వయంతో పని చేయాలి

### -జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మే 21**

జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అధికారులు సమన్వయంతో పనిచెయ్యాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వాతావరణశాఖ హెచ్చరికలు నేపథ్యంలో ఎండ తీవ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై గురువారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలుసూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వాతావరణశాఖ హెచ్చరికలు నేపథ్యంలో తీవ్రవడగాలులు వీచే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే మధ్యాహ్న సమయంలో బయటకు రావాలని అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 గంటలు నుండి సాయత్రం 4 గంటలు వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని అన్నారు. అయితే బయటకు వచ్చేవారు తగినంత త్రాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించాలని అన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలను అధిక దాహం, తలనొప్పి, వాంతులు, అలసట అటువంటి లక్షణాలు కనిపిస్తే దగ్గర్లో ఉన్న వైద్యకేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఎండ తీవ్రతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఎటువంటి చిన్న పొరపాటు చేసినా ఎండ తీవ్రత వలన తీవ్రఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన, తదితర పంటలు, మూగజీవాలను డ్రోన్ల ద్వారా సర్వేచేసి నీటిఎద్దడి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన కూడలిలో చలి వేంద్రాలు, బస్సు కోసం నిలిచే ప్రయాణికులకు తాత్కాలిక పందిర్లను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. వేసవిలో కరెంటు కోతలు, లోవోల్టేజీ లేకుండా విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఎండ తీవ్రత పరిస్థితులు, ముందస్తు జాగ్రత్తలు, తాగునీటి సరఫరా, వైద్యసేవలు తదితర అంశాలుపై ఎక్కడా ఎటువంటి లోటు లేకుండా చూడాలని అన్నారు. వడదెబ్బ కేసులు నమోదు కాకుండా గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్లు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కార్మికులు, వృద్ధులు, చిన్నారులు ఎండ ప్రభావానికి గురికాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా వివిధ శాఖలు అధికారులు, మున్సిపల్ కమిషనర్లు వారివారి కార్యాలయంలో పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం

### -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఇంటూరి

### -32 మందికి 23.2 లక్షల విలువైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే




**కందుకూరు పెన్ పవర్, మే 21**

పేదలకు ఆరోగ్య భద్రతే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేనిపక్షంలో సీఎంఆర్ఎఫ్ పథకం ఆదుకుంటుందని అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కందుకూరు అర్బన్, రూరల్ పరిధిలోని 32 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాగేశ్వరావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కందుకూరు అర్బన్ పరిధిలో 16 మందికి 15,35,451 రూపాయలు రూరల్ మండలం పరిధిలో 16 మందికి 7,84,993 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఒకరికో ఇద్దరికో తప్ప సీఎంఆర్ఎఫ్ నిధులు పెద్దగా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 1313 మందికి 10.42 కోట్ల రూపాయల సహాయాలు అందించటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ల కోసం కేవలం 24 గంటల్లోనే ఎల్వోసి లెటర్లు అందిస్తున్నట్లు చెప్పారు. వైసిపి, కూటమి ప్రభుత్వాలలో ప్రజలను ఆదుకుంటున్నది ఎవరో ప్రతి ఒక్కరూ గమనించాలని ఎమ్మెల్యే కోరారు.



ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , కూటమి ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ డబ్బులు తమ కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉంటాయని, తమలాంటి పేదల పట్ల ఇంత శ్రద్ధ చూపిస్తున్న ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని లబ్ధిదారులు దీవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, నాయకులు బైరపునేని కోటయ్య, రావుల రవి, కాకుమాని ప్రవీణ్, షేక్ షరీఫ్, మణికే మాల్యాద్రి, మచ్చా మనోహర్, దార్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్టాండ్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి

**పెద్ద దోర్నాల పెన్ పవర్ మే 21**

ఎన్నోదశాబ్దాలుగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన బస్టాండ్ కు శ్రీకారం చుట్టినట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రూ.44 లక్షలతో నిర్మించబోయే నూతన ఆర్టీసీ బస్టాండ్ కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి.ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లు శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సమావేశానికి సభాధ్యక్షులు యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు అధ్యక్షుడు జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి శ్రీశైలం వెళ్లే భక్తులకు కొంత ఇబ్బంది తొలగుతాయన్నారు. నాలుగు నెలల్లో బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దోర్నాలలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. విజయ



సునీత మాట్లాడుతూ ఇప్పటివరకు బస్టాండ్ లేక అనేక ఇబ్బందులు పడ్డ ప్రయాణికులకు ఇది మంచి శుభవార్తగా అభివర్ణించారు . ప్రభుత్వం మంచి సంకల్పంతో చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు ప్రజలందరి సహకారం అవసరమన్నారు. అనంతరం అక్కడే దూపాడు- దోర్నాల పైపు లైన్ పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్



చైర్మన్ సురేష్ రెడ్డి, మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ మాబు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి. యర్రగొండపాలెం పార్టీ మండల కన్వీనర్ చిట్యాల వెంగల్ రెడ్డి పెద్ద ఆరవీడు మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి. మాజీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డ శేషాద్రి ఈదర మల్లయ్య షేక్ మౌలాలి చంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడే సోలార్ విద్యుత్ వీధి లైట్ల ప్రారంభోత్సవం



**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

నేటి సాయంత్రం 5:00 గం" లకు రాచర్ల మండలం జె.పి.చెరువు గ్రామంలో సోలార్ విద్యుత్ వీధిలైట్ల ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టర్ విజయ సునీత, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిలు పాల్గొని సోలార్ వీధి లైట్ల ప్రారంభోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

# ముసాయిదా మాస్టర్ ప్లాన్ విడుదల

### మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు



**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ని గిద్దలూరు పురపాలక సంఘం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ను మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ మెట్రో పాలిటన్ రీజియన్ కూడా 2016 నిబంధన ల ప్రకారం రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్ నోటీసుల ను అధికారికంగా విడుదల చేసారు. ఈ సందర్భంగా ప్లానియింగ్ అధికారి మాట్లాడుతూ పట్టణాభివృద్ధి ముసాయిదా మాస్టర్ ప్లాన్ మ్యాప్ లు ప్రతిపాదన లు ప్రజలు ఎటువంటి రుసుములు చెల్లించకుండా ఉచితం గా తిలకించవచ్చు అన్నారు.ఈ నెల 19 నుండి జూన్ 17 వరకు కలెక్టర్ కార్యాలయం ఒంగోలు లో ని ఓడ స్థానిక మున్సిపల్ తహశీల్దార్ ఎమ్ పి డి ఓ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ప్రదర్శిస్తున్నామన్నారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూన్ 17 లో గా మాస్టర్ ప్లాన్ ప్రతిపాదన పై అభ్యంతరాలు ,సూచనలు రాత పూర్వకంగా లేకా ఇమెయిల్ ద్వారా అంద చేయాలన్నారు.

# దేవరాజుగట్టు వద్ద హిట్ అండ్ రన్ ఘటన

### యువకుడికి తీవ్ర గాయాలు

### మానవత్వం చాటిన ఎంవీఐ భాస్కరరావు



**పెద్దారవీడు పెన్ పవర్ మే 21**

మండలంలోని దేవరాజుగట్టు కాశి నాయన ఆశ్రమం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనం అక్కడి నుంచి పరారైంది. ప్రమాదాన్ని గమనించిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కరరావు వెంటనే స్పందించి మానవత్వం చాటుకున్నారు. రక్తస్రావంతో రోడ్డుపై బాధతో ఉన్న యువకుడిని స్థానికుల సహాయంతో ఆటోలో ఎక్కించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. సంఘటన స్థలంలోనే దగ్గరుండి సహాయక చర్యలు పర్యవేక్షిస్తూ తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించారు.ఎంవీఐ భాస్కరరావు చూపిన చొరవపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# తక్కువ నీటితో, తక్కువ కాలంలో వచ్చే పంటలను వేయాలి

### డ్రిప్ ఇరిగేషన్, చిలక రింపు సేద్యం ద్వారా నీటివినియోగం తగ్గించాలి

### మండల వ్యవసాయాదికారి విజయ భాస్కర్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

గిద్దలూరు మండలం ముండ్లపాడు రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి " ఎల్ నినో ప్రభావం- వ్యవసాయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు " గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్ల ఏర్పడే ఒక వాతావరణ మార్పు యని. ఇది ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ముఖ్యంగా భారతదేశం లాంటి వ్యవసాయ ఆధారిత దేశాలపై దీని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఎల్నినో చూపే ప్రధాన ప్రభావాలు రైతులకు తెలియజేశారు. రుతుపవనాల బలహీనత, కరవు పరిస్థితులు, ఖరీఫ్ పంటలపై తీవ్ర ప్రభావం , దిగుబడి తగ్గుట, భూగర్భ జలాలు, జలాశయాల మట్టాలు పడిపోవడం, విపరీతమైన వేడి,ఉష్ణోగ్రతలు పెరుగుదల, పశుగ్రాసం కొరత,ఆర్థిక భారం, ద్రవ్యోల్బణం?పంటల దిగుబడి తగ్గడం వల్ల మార్కెట్లో ఆహార ధాన్యాలు, కూరగాయలు, నూనె గింజల ధరలు విపరీతంగా పెరుగుతాయి తెలియజేసారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ తక్కువ నీటితో పండే పంటలైన వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా తృణధాన్యాలు (జొన్నలు, సజ్జలు, రాగులు), ఆరుతడి పంటలు, పప్పుధాన్యాలను ఎంచుకోవాలన్నారు. నీటి యాజమాన్యం: బిందు సేద్యం, లేదా చిలకరింపు సేద్యం పద్ధతులను వాడి నీటిని ఆదా చేయాలని. తక్కువ రోజుల్లో చేతికి వచ్చే పంట రకాలను సాగు చేయాలన్నారు. తేమ సంరక్షణలో నేలలో తేమ ఆవిరైపోకుండా మల్చింగ పద్ధతులను పాటించడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి వెంకట్రామయ్య, గ్రామ సర్వేయర్, గ్రామ వ్యవసాయ సహాయకులు సిద్దయ్య, రైతులు శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# జల వనరుల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు -అట్లూరి రామకృష్ణంరాజు

**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 21**

జల వనరుల సంరక్షణకు ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మండల టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు అన్నారు మండలంలోని పెద్దరాజుపాలెం గ్రామంలో ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార జలహారతి కార్యక్రమం లో భాగంగా కుంట అభివృద్ధి పనులను గురువారం మండల టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో వసతులు పనుల పురోగతిపై ఉపాధి హామీ సిబ్బంది కూలీలను అడిగి తెలుసుకున్నారు కూలీలతో కొద్దిసేపు మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు కు సూచించారు అనంతరం మస్టర్లను తనిఖీ చేసి ఈ-కేవైసీ, వేతనాల నమోదు, హాజరు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అట్లూరి రామకృష్ణంరాజు మాట్లాడుతూ భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో వర్షపు నీటిని ఒడిసి పట్టే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల వనరుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జలధార జలహారతి కార్యక్రమాన్ని 100 రోజుల



ప్రణాళికతో పనులను ముందస్తు చర్యలో భాగంగా చెరువులు, కుంటలు పునరుద్ధరణ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు, ప్రజలకు నీటి సమస్యలు రాకుండా పరిష్కరించుటకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు ఉపాధి కూలీలతోపాటు గ్రామ ప్రజలు పాల్గొని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ డి నాగరాజు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్యకు అభినందనలు




**వలేటివారిపాలెం, పెన్ పవర్ మే21**

ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కలవళ్ళ ఫీల్డ్ అసిస్టెంట్ మోదేపల్లి లావణ్య కల్పిస్తున్న సౌకర్యాలు పని తీరును చూసి మండ అధికారులు శబాష్ లావణ్య అంటు అభినందించారు . గురువారం ఈఓఆర్డి నారాయణ, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు నేరుగా కూలీలతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా నమోదైన హాజరును పని ప్రదేశంలో ని కూలీల సంఖ్య పరిశీలించారు. కూలీలు వేసవి తాపం తీర్చుకోవడానికి పని ప్రదేశంలో కూలింగ్ వాటర్ , టార్పాలిన్ పట్టలు , ఓఆర్ఎస్ ప్యాకెట్లు అత్యవసర కిట్లు ఏర్పాటు చేయడం పై సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులు ఆమెను మెచ్చుకున్నారు. గత వారం రోజులుగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉందని , వడగాల్పులు వీస్తున్నాయని కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రతను బట్టి పని ప్రదేశాల్లో టార్పాలిన్ పట్టలు కింద సేద తీరాలని, అవసరమైతే ఓఆర్ఎస్ తీసుకుని జాగ్రత్తలు పాటించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నారాయణ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య, సీనియర్ మేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, మే 21**

పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఇళ్లకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా వెళ్లి పరామర్శించారు. పోతురాజుమిట్ట ప్రాంతంలో షేక్ మునీర్, సమీరా దంపతుల కుమార్తె ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురికాగా, ఎమ్మెల్యే వివరాలు తెలుసుకొని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదే ప్రాంతంలో అనారోగ్యంతో బాధపడుతున్న రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే పరామర్శించారు. పట్టణ ఐటీడీపీ అధ్యక్షుడు చుంచు వేణు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కోవూరు రోడ్డులోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. 2వ వార్డు టిడిపి అధ్యక్షుడు షేక్ నాగూర్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకటరమణయ్య, కూనం నరేంద్ర, షేక్ మున్నా, వడ్డేళ్ల రవిచంద్ర, ఆయా వార్డుల అధ్యక్షులు, పార్టీ నేతలు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 21**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా బిజెపి అధ్యక్షులు పి వి కృష్ణారావు సూచనలతో ఒంగోలులో గురువారం నిర్వహించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కో-కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, బీజేపీ రాష్ట్ర మాజీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మణ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకట సత్యం, సి. ఎస్.పురం మండల పార్టీ అధ్యక్షులు పాశం రామకృష్ణ, పామూరు మండల పార్టీ అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలు, బీజేపీ పార్టీ సిద్ధాంతాలు దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యకర్తలకు నిర్వహిస్తున్న ప్రశిక్షణ శిబిరాలు పార్టీ బలోపేతానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ పనులలో పైసలు ఇవ్వకపోతే అమలులోకి నిబంధనలు

## పెన్ పవర్ వార్త కి స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకినాదేశం.

## కలెక్టర్ ఆదేశాలతో పాలేటిపాడు సచివాలయం లో విచారణ చేపట్టిన అధికారులు.



**జరుగుమల్లి, మే 21, పెన్ పవర్.**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తూ కల్పించిన ప్రజలకు క్షేత్ర స్థాయిలో అధికారులు తమ ఆదాయ వనరుగా మార్చుకుని పెద్ద సంఖ్యలో అవినీతికి పాల్పడుతున్నారు అనేది బహిరంగ రహస్యమే. అలాంటి సంఘటన ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం పాలేటి పాడు గ్రామపంచాయితీ పరిధికి వెలుగులోకి వచ్చింది. దాన్ని పెన్ పవర్ పత్రిక ఈ నెల 20 రెండు వందలు, వారానికి 1400 ఇవ్వకపోతే అమలు లోకి నిబంధనలు ఉపాధి హాజర్ కోత తప్పదని వేధింపులు అధికారుల దెబ్బకు ఉపాధి హామీ కూలీల అవస్థలు అన్న వార్త ప్రచురితం అయింది. దానికి స్పందించిన జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని వెంటనే నివేదిక సమర్పించాలని ఇచ్చినవాదేదలతో వెలుగు జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగింది. దానితో గురువారం వెలుగు సహాయ ప్రాజక్ట్ అధికారి సుబ్బారావు ఆద్వర్యం లో ఎ పి ఎం జ్యోత్స్న, ఈ సి కోటేశ్వర రావు క్షేత్ర స్థాయి విచారణకు పాలేటుపాడు సచివాలయానికి చేరుకున్నారు.అక్కడ ఉపాధి హామీ పథకం కూలీలను విచారించారు. విచారణ సందర్భంగా పెన్ పవర్ పత్రికలో వెలుగు చూసిన అంశాలపై ప్రత్యక్షంగా వారికి పని దగ్గర ఎదురవుచున్న సమస్యలు, అధికారులు, సిబ్బంది చేతివాటం, డబ్బు ఇవ్వకపోతే హాజరు లో కోత నిబంధనలు అమల్లోకి వస్తాయని బెదిరింపులు, వసూలు చేస్తున్న అవినీతి సొమ్ము గురించి క్షుణ్ణంగా విచారించారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం విచారణ నివేదికను వెంటనే జిల్లా కలెక్టర్ కి సమర్పించనున్నట్లు పెన్ పవర్ ప్రతినిధికి విచారణ అధికారులు వివరించారు.

# గుంతచెన్నంపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### అల్పాహార విందు ఏర్పాటుచేసిన మారెళ్ళ రవికుమార్





**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 21**

మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంలో శ్రీరామనవమి, పోలేరమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా గురువారం డాక్టర్ గంగయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ శిబిరానికి విచ్చేసిన ప్రజలకు టిడిపి నాయకులు మారెళ్ళ రవికుమార్ ఆధ్వర్యంలో అల్పాహార విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డీలర్ శ్రీను, మారెళ్ళ రత్తయ్య, కొత్త పేరయ్య పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి తగిన సూచనలు తెలిపిన అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. పండుగల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 26 న సర్వసభ్య సమావేశం

**వలేటివారిపాలెం, పెన్ పవర్ మే21**

ఈనెల 26 వ తేదీ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వై. శంకరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై. శంకరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి కో ఆప్షన్ సభ్యులు , అధికారులు సమగ్రమైన సమాచారంతో తప్పక హాజరుకావాలని తెలిపారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేత





**కందుకూరు పెన్ పవర్, మే 21**

గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి పరీక్షల్లో మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం బహుమతులు అందజేశారు. మామిడాల ప్రేమ్ కుమార్ (571), యాళ్ల గీత (570), కుడుముల అక్షయ (568), యాళ్ల దీక్షితా రెడ్డి (566) లకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. హైస్కూల్ లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మార్తాటి జనార్ధన్ ఒక్కొక్కరికి 5వేల రూపాయలు ఖర్చు చేసి, ఈ బహుమతులు అందించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆయనను అభినందించారు. విద్యార్థులను కూడా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామా కొండపనాయుడు, గొర్రెపాటి మధుసూదన్ రావు, జొన్నలగడ్డ వెంకటాద్రినాయుడు, రావెళ్ల సుధాకర్ రావు పాల్గొన్నారు.

# గిద్దలూరు మండలంలో రెండు వేరు వేరు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు..

**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

పాములపల్లిలో ప్రమాదవశాత్తు వరిగడ్డి, సొప్ప, శనగపొట్టు అగ్నిప్రమాదం జరిగి రూ 2 లక్షలు ఆర్థికంగా నష్టపోయామని రైతులు పద్మావతి, రంగస్వామి వెల్లదించారు. ఇదిలావుండగా మండలంలోని ప్రతాప్ రెడ్డి కాలనీలో ఓ పొలంలో డ్రిప్పు పైపులకు అగ్నిప్రమాదం. జరిగిరూ 20 వేలు ఆర్థిక నష్టం వాటిల్లింది. రెండు ప్రమాదాలు ప్రమాదవశాత్తు జరిగాయని అగ్నిమాపక్షాక అధికారులుతెలిపారు. మంటలు వ్యాప్తి చెందకుండా ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపుచేసినట్లు ఫైర్ అధికారులు తెలిపారు.

# డిగ్రీ ఫలితాలలో శ్రీ వివేక విజయ దుందుభి




















**కందుకూరు పెన్ పవర్, మే 21**

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నేడు విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం, మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కందుకూరు శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయదుందుభి మోగించారని కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు ప్రకటించారు. విభాగాల వారీగా .. బీసీఏ విభాగంలో అమృత -- 98 శాతం (ప్రథమ స్థానం) వెంకటలక్ష్మి కుసుమ -- 93శాతం (ద్వితీయ స్థానం)సుబీన్ -- 92శాతం (తృతీయ స్థానం), బీకాం విభాగంలో అర్షియా -- 88శాతం (ప్రథమ స్థానం) ఆయుష -- 85శాతం (ద్వితీయ స్థానం), యశోద -- 82శాతం (తృతీయ స్థానం)బీఎస్సీ విభాగంలో ప్రీతి -- 89శాతం (ప్రథమ స్థానం)కె. సాయి వెంకట కీర్తి -- 87శాతం (ద్వితీయ స్థానం)జి. స్రవంతి -- 85శాతం (తృతీయ స్థానం) లు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన లెక్చరర్లను ప్రత్యేకంగా అభినందించారు.విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే విద్యాసంవత్సరం నుండి బీకాం తో పాటు ఎ సి సి ఏ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామును శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా చేరబోయే విద్యార్థులు ఈ అంతర్జాతీయ స్థాయి కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు జి.బాలభాస్కర రావు, బి.నరేంద్ర బాబు, అకాడమిక్ ఇంచార్జ్ డి.శ్రీనివాసులు అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# మాజీ సర్పంచ్ యయాద్రికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్, మే 21**

మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నన్నసాని యయాద్రి ఇటీవల మృతి చెందడంతో గురువారం కోవిలంపాడు స్వగృహం నందు నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ డైరెక్టర్ కోనంగి వెంకటకొండయ్య, మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, తోడేటి గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి,టి. లక్ష్మీనారాయణ, మండల టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు చందలూరి బాల కాశయ్య, కాలువ నరసయ్య పాల్గొని యయాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామ అభివృద్ధికి యయాద్రి చేసిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి నుంచి గిద్దలూరు మీదుగా చర్లపల్లికి వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు

**గిద్దలూరు, పెన్ పవర్,మే 21**

ప్రయాణీకుల రద్దీ,అవసరాలను దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే తిరుపతి నుంచి గిద్దలూరు మీదుగా చెర్లపల్లికి మరో వీక్లీ రైలును ఈ నెల 28 నుంచి నడుపనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

గురువారం సాయంత్రం 4.30 గంటలకు తిరుపతిలో బయలుదేరి రేణిగుంట, రాజంపేట,కడప, ఎర్రగుంట్ల,ప్రొద్దుటూరు, నంద్యాల, దిగువమెట్ట స్టేషన్లలో ఆగుతూ గిద్దలూరుకు 11.48కి చేరుకొని మార్కాపురం, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ,నల్గొండ మీదుగా చర్లపల్లికి మరుసటిరోజు శుక్రవారం ఉదయం 8.25 కు చేరుకుంటుంది. తిరిగి చర్లపల్లిలో శనివారం ఉదయం 7.30 గంటలకు బయలుదేరి అదే మార్గంలో గిద్దలూరుకు రాత్రి 10.40 కి చేరుకొని తిరుపతి వెళ్తుంది.



# ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలి -ఏపీవో సుబ్బారావు




**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 21**

ఎండలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి కూలీలు ఉదయం 6 గంటలకు పని ప్రదేశానికి వచ్చి పనులు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని ఏపీఓ సుబ్బారావు అన్నారు మండలంలోని కోవిలంపాడు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉపాధి హామీ పథకం కుంట తవ్వక పనులను గురువారం ఏపీవో సుబ్బారావు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల ప్రదేశానికి చేరుకున్న ఆయన అక్కడ నిర్వహిస్తున్న పనుల పురోగతి, కూలీల హాజరు, మస్టర్లు, ఈ-కేవైసీ ఫోటోలను సవివరంగా తనిఖీ చేశారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు, పనుల పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏపీవో సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నందున ఉపాధి కూలీలు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం వేళల్లోనే పనులు ప్రారంభించేలా కూలీలు ఉదయం ఆరు గంటలకే పని ప్రదేశాలకు చేరుకోవాలని తెలిపారు. ఎండ ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే తాగునీటి బాటిళ్లు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పనులు అందేలా చూడాలని, గ్రామాల్లో కూలీల సంఖ్యను మరింత పెంచాలని ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు, నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ తౌఫిక్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు..



**చీపురుపల్లి పెన్ పవర్ మే 21** :తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తన కార్యకర్తలకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించుకుంది. చీపురుపల్లి మండలం, చౌక్కారపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దివంగత బొల్లు పైడి రాజు పేరున ఉన్న పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ ?5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ నగదు నేరుగా వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించారు. పైడి రాజు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ తరపున మంజూరైన ?5 లక్షల బీమా సొమ్ము వారి ఖాతాలో జమ అయిన విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు వివరించారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఐటీడీఏ ఏర్పాటు హామీ ఎప్పటిలోగా అమలు చేస్తారు?

మంత్రి అచ్చన్న ను ప్రశ్నించిన సిపిఎం నాయకులు




**టెక్కలి, పెన్ పవర్ మే 21 :** జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామన్న ఎన్నికల హామీని ఎప్పటిలోగా అమలు చేస్తారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్న నాయుడిని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు ప్రశ్నించారు. సిపిఎం మండల కన్వీనర్ కొల్లి ఎల్లయ్య అధ్యక్షతన టెక్కలి మండలం జక్కరపేట లో జరిగిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ర్యాలీ అనంతరం సభ జరిగింది. ర్యాలీ ప్రారంభానికి ముందు సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఐటీడీఏ లేకపోవడంతో గిరిజనలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన భూములు గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. సరిహద్దు గ్రామాల్లో గిరిజనులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకునే పరిస్థితిలో లేదని విమర్శించారు. గిరిజనలు పండించిన గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో గిరిజనులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టం ప్రకారము గిరిజనులు పోడుచేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాల్లో విద్య వైద్యం అందుబాటులో లేదని విమర్శించారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దుర్గ గెడ్డపై సరియాపెల్లి రిజర్వాయర్ నిర్మాణం చేస్తామన్న ప్రభుత్వ వాగ్దానము నేటికీ నీటి మూటలుగా మిగిలిపోయావని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ లేకపోవడంతో గిరిజన గ్రామాల్లో నీరందక వ్యవసాయం దెబ్బతిని తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివలన వలసలు వెళ్లిపోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. భీంపుపురం వద్ద పీహెచ్ సి సెంటర్ పెట్టాలని ప్రజలు కోరుతున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిహెచ్.సి లేకపోవడంతో గిరిజనులకు వైద్యం అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు ఎదుర్కొన్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే దశలవారీ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బగాది వాసుదేవరావు, బొంతు అప్పారావు, బందపల్లి రవి, బొంతు నరసమ్మ ,బొంతు లక్ష్మమ్మ,డి.హరేషు, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర, జిల్లా కమిటీల్లో కొత్త నియామకాలు

- పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలి కె.కె రాజు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21** :వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జిల్లా కమిటీల్లో పలు కీలక పదవులకు నూతన ని యామకాలు చేపట్టారు. విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రసాద్ రాజును రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శిగా, జీలకర్ర నాగేంద్రను రాష్ట్ర ఆర్‌టీఐ విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, దివ్యక ళను జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా నియమిం చారు.ఈ సందర్భంగా నూతనంగా నియమి తులైన నాయకులు వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ కె.కె రాజును కలిసి శాలు వాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి మరియు బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు సమన్వ యంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్ర జల సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లని సూచించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు తాడి జగన్నాథరెడ్డి, పీవీ నారాయణ, అనుబంధ విభాగం జోనల్ అధ్యక్షుడు అంబటి శైలేష్, జిల్లా అధ్యక్షుడు నీలి రవి, దేవరకొండ మార్కండేయులు, బొండా ఉమామహేశ్వరరావు, బాజీ నాయుడు, మనోజ్ తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైలు లో తరలిస్తున్న 14 కిలోలగంజాయి పట్టివేత. ఇద్దరు అరెస్ట్.. డీఎస్పీ రాఘవులు..



**చీపురుపల్లి పెన్ పవర్ మే:** జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు, చీపురుపల్లి డిఎ స్పి ఎస్ రాఘవులు ఆధ్వర్యంలో చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకరరావు , బుదరాయవలస, గరివిడి గుర్ల ఎస్సై గార్లు, వారి సిబ్బంది ,ఈగల్ టీం ,డాగ్స్ స్క్వాడ్ మరియు జిఆర్పి పోలీసు వాళ్లతో కలిసి, గంజాయిని అరికట్టడానికి ట్రైన్ చెకింగ్ కార్యక్రమం గురువారం కండక్ట్ చెయ్యగా, అందులో భాగంగా బ్రహ్మపుర నుండి విశాఖపట్నం వెళ్తున్న ప్యాసింజర్ ట్రైన్ నెం. 58531 చీపురుపల్లి లో ఎక్కి తనిఖీ చేయగా మార్గమధ్యంలో నెల్లిమర్ల చేరే సరికి 11వ నెంబర్ భోగి లో ఇద్దరు అనుమానితులను పట్టుకోవడం జరిగింది హరి డీఎస్పీఎస్ రాఘవులు గురువారం నాడు విలేకరులకు వివరించారు. వాళ్ల వద్ద మూడు బ్యాగులు సీటు కింద గుర్తించగా ఆ బ్యాగులు ఎవరని అడగగా, వారితో ప్రయాణిస్తున్న ప్రయాణికులు, ఆ బ్యాగులో వారివే అని నిర్ధారణ చేసుకొని పరిశీలించగా ఆ బ్యాగలను చెక్ చేయగా, బ్యాగులో బ్రౌన్ కలర్ రంగు కలిగిన, 14 ప్యాకెట్లు దొరికాయ్ అన్నారు. వాటిని ఓపెన్ చేసి వాసన చూడగా గంజాయి గా గుర్తించమన్నారు. తదుపరి గంజాయి తరలిస్తున్న వ్యక్తులు ఎల్దోసి పార్ట్ మార్క్ జోసఫ్ ఒకరిగా, 21 సంవత్సరాలు కల ఎర్నాకులం కేరళ వ్యక్తిగా సైబర్ ఫారిన్ సిక్స్ సెన్స్ చదువుతున్నట్లు గుర్తించమన్నారు. రెండో వ్యక్తి దేవానంద కోడవరం సన్నాఫ్ సంతోషి 21 సంవత్సరాలు కాసర్ఘాట్ జిల్లా, కేరళ , బీసీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు తమ పరిశీలన తెలిసిందని డీఎస్పీ వివరించారు. పై వ్యక్తులు ఇద్దరూ చెడు వ్యసనాలకు అలవాటపడి తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి వ్యాపారం చేద్దామని బరంపురం చెందిన రాహుల్ అనే వ్యక్తి వద్ద పై గంజాయిని కొనుగోలు చేసినట్లు డి.ఎస్డీ ఎస్ రాఘవులు తెలిపారు వారి వద్ద నుండి మొత్తం 14 గంజాయి ప్యాకెట్లలో సుమారు 14 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, ఇద్దరు నిందితులను వారి వద్ద ఉన్న 2 సెల్ ఫోన్స్ ను, తదుపరి దర్యాప్తు నిమిత్తం అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ కేసుకు సంబంధించిన ఇద్దరు నిందితులను స్వాధీనం చేసుకున్న గంజాయిని తదుపరి విచారణ నిమిత్తం పలాస జిఆర్ఫీ పోలీసులకు అప్పగించడం జరిగినది హనీ డిఎస్పి వివరించారు.ట్రైన్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఈ తనిఖీలు మరియు గంజాయి పట్టివేత చర్యలను చేపట్టిన పోలీసులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని జిల్లా ఎస్పీ ఏ ఆర్. దామోదర్ సారథ్యంలో నిరంతరముగా మత్తు పదార్థాల రవాణా అమ్మకాలు వాడకాల పైన నిఘాపిస్తామని ఈ సందర్భంగా డిఎస్పి వివరించారు.

## గోపాలపట్నంలో శ్రీమోదకొండమ్మ అమ్మవారి పండగకు సన్నాహాలు




గోడపత్రిక ఆవిష్కరించిన పెతకంశెట్టి మౌర్యసింహ

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 21 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని గోపాలపట్నం, ఇందిరానగర్ కొండపై కొలువై ఉన్న శ్రీమోదకొండమ్మ అమ్మవారి వార్షిక పండగ ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే గణబాబు తనయుడు పెతకంశెట్టి మౌర్యసింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది.
ఈ సందర్భంగా మౌర్యసింహ మాట్లాడుతూ, "అమ్మలగన్న అమ్మగా, సత్యమైన తల్లిగా, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా శ్రీమోదకొండమ్మ అమ్మవారు విశాఖ ప్రజల మన్ననలు పొందుతున్నారని" పేర్కొన్నారు. ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ, గ్రామ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 16వ తేదీ మంగళవారం ప్రధాన పండుగను వైభవంగా నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఉత్సవాల వివరాలను వెల్లడిస్తూ, జూన్ 14న "పుట్టబంగారం" కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సోమవారం తొలేళ్ల సంబరాలు, అమ్మవారి ప్రతిమలతో భారీ సారె ఊరేగింపు జరగనుందని చెప్పారు. మంగళవారం ప్రధాన పండుగ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేవీ బాలసుబ్రమణ్యం, ఎస్‌జేఎస్ జర్నలిస్ట్ సంఘం మరియు చేనేత సంఘ అధ్యక్షులు చింతల బాస్కర్, దాడి రమేష్ నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, శరగడం సురేష్, గౌరవ అధ్యక్షులు ఉల్లూరి ప్రకాష్ పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షులు నానేపల్లి జయశంకర్, కార్యదర్శి గండేపల్లి కనకకుమార్, కోశాధికారి ఇమంది శ్రీను, సిరిమళ్ల ధర్మరాజు, కల్యాణ మండపం చైర్మన్ శీరం రాము, ఉపాధ్యక్షులు దుడ్డు రాంబాబు, దన్నిన కృష్ణ, జోజి, గణేష్, సిరిమళ్ల గౌరీ, గొలగాని ఉమ, కడిమి రామకృష్ణ, ఇంటి వెంకట్, కొమ్మనాపల్లి త్రినాద్ తదితరులు హాజరై ఉత్సవ విజయవంతానికి తమ సహకారం అందించారు.

## సింహాచలం దేవస్థానంలో వైభవంగా ధర్మకర్మల మండలి ప్రమాణస్వీకారం



- ముఖ్యఅతిథులుగా హాజరైన పలువురు ఎమ్మెల్యేలు
- సభ్యులను అభినందించిన ధర్మకర్త, చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు

**సింహాచలం, పెన్ పవర్, మే 21 :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతన ధర్మకర్మల మండలి (ట్రస్ట్ బోర్డ్) ప్రమాణస్వీకార మహోత్సవం గురువారం ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. సింహాచలం కొండపై జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, కొత్తగా నియమితులైన సభ్యుల కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు శాస్త్రోక్తంగా నూతన ధర్మకర్మల మండలి సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. వేదమంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణతో పాటు పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నరసాపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్. కోటేశ్వరరావు కూడా హాజరయ్యారు. దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు వర్చువల్ విధానంలో కార్యక్రమంలో పాల్గొని నూతన సభ్యులను అభినందించారు. ఆలయ పరిపాలనలో పారదర్శకత, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, దేవస్థానం అభివృద్ధి లక్ష్యంగా సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రమాణస్వీకారం చేసిన సభ్యులు
నూతన ధర్మకర్మల మండలిలో మాకేన సీతారాం పాత్రుడు (నవీన్), కసిరెడ్డి దామోదర్, చలమూరి భారతి, కరక దేవుడు, కనకాల మురళీమోహన్, వెంపడాపు అన్నపూర్ణ, బీతాల నీరజ లక్ష్మీ కుమారి, మధుపద సన్యాసిరావు, డాక్టర్ ధరణి బండ్ల, నీతిపల్లి మహేష్, పెద్దిశెట్టి ఉష శ్రీ, లలిత జ్యోతి, గుత్తికొండ శ్రీలత, సునరపు గణపతిరావు, చల్లాంగి జ్ఞానేశ్వరి, పావులూరి శ్రీనివాసరావు సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఆలయ ప్రధాన అర్చకులు గూడవర్తి శ్రీనివాస ఆచార్యులు కొనసాగుతుండగా, ప్రత్యేక ఆహ్వానితులుగా బొక్కం స్వామి నాయుడు, వేదుల దక్షిణామూర్తి పాల్గొన్నారు.
ప్రమాణస్వీకారం అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి, నూతన సభ్యులకు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మధులత, డిప్యూటీ ఈవో సింగం రాధ, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఇతర సిబ్బంది కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింహాచలం దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా నూతన ధర్మకర్మల మండలి కీలక పాత్ర పోషించనున్నదని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలో 21 కేంద్రాలు.

- మే 25 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు
- పకడ్బందీ ఏర్పాట్లకు అధికారుల కు డీఆర్వో ఆదేశాలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21** :ఎం విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నెల 25వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు జరిగే పరీక్షలను ఎలాంటి అంతరాయాలు లేకుం డా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీఆర్వో సూచిం చారు.జిల్లాలో మొత్తం 5,583 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, అందులో 3,692 మంది రెగ్యులర్, 972 మంది ప్రైవేట్, 919 మంది ఒకేషనల్ ఇంటర్ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఇందుకోసం జిల్లావ్యాప్తం గా 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 9.30 గం టల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఉన్న ఫోటోకాపీ, జిరాక్స్ దుకా ణాలను పరీక్షల సమయంలో మూసివేయాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల రవాణా, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.
విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆయా మార్గాల్లో ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. సమా వేశంలో , తో పాటు పోలీసు, జివిఎంసీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానంలో ప్రత్యేక ఉత్సవాలు

### భక్తుల దర్శన సమయాల్లో మార్పులు

### నృసింహ జయంతి సందర్భంగా విశేష ఏర్పాట్లు

**సింహాచలం, పెన్ పవర్, మే 21 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింహాచలంలో శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్రం మరియు శ్రీ నృసింహ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహక అధికారి జలేపల్లి వెంకటరావు తెలిపారు. ఈ మేరకు దేవస్థానం కార్యాలయం నుంచి అధికారిక ప్రెస్ నోట్ విడుదలైంది. దేవస్థానం ప్రకటించిన వివరాల ప్రకారం, ఈ నెల 26, 27, 28 తేదీలలో శ్రీ నమ్మాళ్వార్ తిరునక్షత్ర మహోత్సవాల నిర్వహణ నేపథ్యంలో ప్రతిరోజూ రాత్రి 7 గంటల వరకు మాత్రమే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించబడుతుంది. రాత్రి 7 గంటల అనంతరం ఆలయంలో ప్రత్యేక ఆరాధనలు, అంతర్గత కార్యక్రమాలు నిర్వహించబడనున్నందున సాధారణ దర్శనాలు నిలిపివేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఇక 29 మే తేదీన ఆలయంలో నిర్వహించే సేవల్లో కూడా మార్పులు చేశారు. ఉదయం నిర్వహించే స్వాతి హోమం మినహా సుప్రభాతం, ఆరాధన, గరుడసేవ, కళ్యాణోత్సవం వంటి సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సహస్రనామార్చన నిర్వహించనున్నారు. అలాగే ఆ రోజు కూడా రాత్రి 7 గంటల వరకు మాత్రమే భక్తులకు దర్శనం కల్పించబడుతుంది. అదేవిధంగా మే 30 నాడు శ్రీ నృసింహ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కృష్ణపురం గోశాలలోని నృసింహవనంలో వెలసి ఉన్న శ్రీ నృసింహస్వామివారికి సాయంత్రం 4 గంటల నుంచి విశేష అర్చనలు జరగనున్నట్లు అధికారులు తెలిపారు. నృసింహ జయంతి రోజున ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో, సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే సాధారణ దర్శనాలు అనుమతించబడతాయని దేవస్థానం స్పష్టం చేసింది. అనంతరం ఆలయ ఉత్సవ కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడనున్నాయి. భక్తులు ఈ మార్పులను గమనించి తమ దర్శనాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారాన్ని ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను దేవస్థానం కోరింది.



# మూడు వస్తే..మూడేది ఎవరికి

**విజయవాడ, మే21 పెన్ పవర్:** రాజకీయాల్లో అవకాశాలు రావు, తీసుకోవాలి. ప్రజలు ఎపుడూ తెలివైన వాళ్ళు. వారికి తామే ఆల్టర్నేషన్ అని ఎవరైనా అనుకుంటే అంతకంటే పొరపాటు ఉండదు, ప్రజలు తమదైన చైతన్యంతో తమకు కావాల్సిన ఆల్టర్నేషన్ ని తెచ్చుకుంటారు. గద్దె మీద కూర్చోబెడతారు. దానికి తాజా ఉదాహరణ తమిళనాడు. అక్కడ డీఎంకే ఓడితే అన్నా డీఎంకేనే దిక్కు అనుకున్నారు ఆ పార్టీ నేతలు. కానీ ఫలితాలు వచ్చిన తరువాత సీన్ అర్ధం అయింది మూడవ ప్లేస్ లోకి పడిపోయింది. అంటే జనాల ఆలోచనలు ఎంత వేగంగా మారుతాయన్నది అర్ధం చేసుకోవాలిన అవసరం ఉంది. ఇదే కాదు దేశాన్ని మూడు

నాలుగు దశాబ్దాలకు పైగా ఏకచత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్ పార్టీ కూడా చివరికి విపక్షంలోకి రావాల్సి వచ్చింది. ఏపీ లో చూస్తే ప్రస్తుతానికి రాజకీయ వాతావరణం కూటమికి వైసీపీయే ప్రత్యర్ధిగా ఉంది. అదే వైసీపీలో ధీమాను కూడా పెంచుతోంది. కూటమి తప్పులు చేస్తే అధికారం తమకే దక్కుతుందని మెచ్చి వరమాలను తమ మెడలో వేస్తారని వైసీపీ నేతలు భావిస్తున్నారు. యాంటీ ఇంకెంబెన్సీ మీదనే ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో మేమే అని చెబుతున్నారు. మరో విషయం ఏమిటి అంటే ఒక పార్టీకి ఒకేసారి అధికారం ఇవ్వడం ఏపీ ప్రజలు చేస్తారు కాబట్టి ఆ ట్రాక్ రికార్డు చూసినా తమకే చాన్స్ అని కూడా వారు విశ్వాసంగా ఉన్నారు.అయితే ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడేళ్ళ సమయం ఉంది. రాజకీయంగా చూస్తే అది చాలా ఎక్కువ సమయమే. ఎందుకంటే క్షణాలలో అంతా మారే సీన్ పొలిటికల్ గా ఉంటుంది. అలా చూసినపుడు ఈ మూడేళ్ళలో కొత్త పార్టీ వచ్చినా లేక థర్డ్ ఫోర్స్ ఏదైనా ఎమర్జ్ అయినా ఎవరికి ఎక్కువ నష్టం అన్న చర్చ వస్తోంది. సాధారణంగా మూడవ పార్టీ వస్తే కనుక అది ఖాయంగా ప్రతిపక్ష పార్టీకే చేటు చేస్తుంది. దానికి మళ్ళీ అన్నా డీఎంకేని ఉదహరించాల్సి ఉంటుంది. అందువల్ల ఏపీలో కూడా వైసీపీకే దెబ్బ పడుతుందని అనే వారూ ఉన్నారు. ఏపీలో రెండేళ్ళ కూటమి ప్రభుత్వం పాలనలో అసంతృప్తి ఉంది. అయితే అది ఏ మేరకు అన్నది తెలియడం లేదు కానీ అధికారంలో ఉన్న పార్టీకి సహజం. కానీ ఆ అసంతృప్తి వైసీపీ వైపు మళ్ళడం

లేదు. అంటే వైసీపీకి 2024 లో వచ్చిన 40 శాతం ఓట్లు అలా నికార్సుగా నిలిచి ఉన్నాయో లేవో తెలియడం లేదు కానీ కొత్త ఓట్లు అయితే జత చేరడం లేదు అన్న విశ్లేషణలు ఉన్నాయి. మరో వైపు చూస్తే ఏపీలో వైసీపీని వీడిన వారు ఉన్నారు, కూటమిలో చోటు లేని వారు ఉన్నారు. ఇంకా అన్ని పార్టీల తీరు చూసి కొత్తదనం కోసం ఆలోచిస్తున్న వారు ఉన్నారు. వీరందరి కోసం ఏదైనా పార్టీ వచ్చినా లేక ఫోర్స్ గా అందరూ కలిసి ప్రయత్నం చేసినా అపుడు ఏమిటి జరుగుతుంది అన్నది ఒక కీలకమైన చర్చ. అలాంటి సందర్భాలలో కచ్చితంగా వైసీపీకి ఇబ్బంది

అవుతుందని అంటున్నారు. వైసీపీ అయితే రెండేళ్ళ కాలంలో జనంలోకి పెద్దగా వచ్చింది లేదు. ఇక అసెంబ్లీ ముఖం ఎమ్మెల్యేలు చూసింది అంతకంటే లేదు. అధినేత జగన్ కూడా జనంలోకి వచ్చే ప్రయత్నం చేయడం లేదు. దాంతో తమ గొంతుకని విపక్షం వినిపించలేకపోతోంది అన్న భావన అయితే మెల్లగా జనంలోకి వెళ్తోంది. సరిగ్గా ఈ సమయంలో సర్దుకుని వైసీపీ దూకుడుగా ముందుకు సాగకపోతే మాత్రం మూడవ పార్టీ అయినా లేదా శక్తి అయినా వస్తే ఒమాత్రం ఆ పార్టీ విజయావకాశాలనే దెబ్బ తీస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. చూడాలి మరి ఏపీ రాజకీయాల్లో ఏ మార్పులు వస్తాయో.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఎబోలా కలకలం.. భారత్-ఆఫ్రికా శిఖరాగ్ర సదస్సు వాయిదా!

- మొదటి పేజి తరువాయి

ఎబోలా వ్యాప్తి తీవ్రంగా ఉండటంతో 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఆఫ్రికా కూటమితో చర్చించి నిర్ణయం**

సదస్సు వాయిదా వేసే ముందు భారత ప్రభుత్వం, ఆఫ్రికన్ యూనియన్ ఛైర్‌పర్సన్, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆఫ్రికా దేశాల ప్రతినిధులు, కీలక నేతలు అందరూ పూర్తి స్థాయిలో హాజరయ్యేలా చూడటంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సదస్సును మరో తేదీకి మార్చడమే మంచిదని ఇరుపక్షాలు నిర్ణయించాయి. ఆఫ్రికాలో ఎబోలాను అదుపు చేయడానికి 'ఆఫ్రికా సీడీసీ' తీసుకుంటున్న చర్యలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని, మద్దతును ప్రకటించింది.

## 'స్త్రీ శక్తి' థీమ్‌తో 'మహానాడు-2026'...

- మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం పార్టీ ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు ఈసారి 'స్త్రీ శక్తి' థీమ్‌తో జరగనుంది. ఈ మేరకు పార్టీ పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం తీసుకుంది. మే 27, 28 తేదీల్లో హైబ్రిడ్ విధానంలో జరగనున్న మహానాడులో మొత్తం 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని తీర్మానించింది. గురువారం నాడు ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం వర్చువల్ పద్ధతిలో జరిగింది. ఇంధన పొదుపు చర్యలలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొనగా, మిగిలిన పొలిట్ బ్యూరో సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.సుమారు రెండున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో మహానాడు నిర్వహణ, అజెండాపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మహానాడులో ప్రవేశపెట్టాల్సిన తీర్మానాలపై చంద్రబాబు కీలక సూచనలు చేశారు. మొత్తం 20 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు 4, అండమాన్‌కు 1 తీర్మానం ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఉమ్మడి తీర్మానాలు, చివరగా ఒక కీలక రాజకీయ తీర్మానాన్ని చేపట్టాలని నిర్ణయించారు.ఈ ఏడాది మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని నిర్ణయించినందున, కార్యక్రమం మొత్తం ఆ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు, వారి హక్కులకు టీడీపీ కట్టుబడి ఉందని, ఆ విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలోనూ మహిళలనే భాగస్వాములను చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వీటితో పాటు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల వంటి అంశాలపై మహానాడులో కూలంకషంగా చర్చ జరగాలని ఆదేశించారు. 'మన దేశం-మన బాధ్యత' పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న పొదుపు చర్యలపైనా ప్రత్యేకంగా చర్చించాలని సూచించారు.రాష్ట్రంలో 'ప్రత్యర్థి పార్టీ' పేరిట జరుగుతున్న అరాచకాలను, కుట్రలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారిలో అవగాహన పెంచేలా మహానాడు కార్యక్రమాలు ఉండాలని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. ఎన్టీఆర్ సిద్ధాంతాలు, తెలుగుదేశం పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేసేలా ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇవ్వాలని కూడా నిర్ణయించారు.

హైబ్రిడ్ పద్ధతిలో ఈసారి మహానాడు జరుగుతున్నప్పటికీ, దాని స్ఫూర్తి మాత్రం తగ్గకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. మహానాడును ఒక పండుగలా నిర్వహించాలని, రెండు రోజుల ముందు నుంచే ప్రతి ఇంటిపైనా టీడీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అగ్ర నాయకత్వం నుంచి క్షేత్రస్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అన్ని క్లస్టర్లలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మహానాడును ప్రారంభించాలని పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయించారు.

## ఎయిరిండియా విమానంలో 179 మంది.. త్రుటిలో తప్పిన ప్రమాదం!

- మొదటి పేజి తరువాయి

**గాల్లో మారిన బ్యాలెన్స్**

ఢిల్లీ నుంచి బెంగళూరుకు 179 మంది ప్రయాణికులతో వచ్చిన ఏఐ2651 ఎయిర్ బస్ విమానం ల్యాండింగ్ కావడానికి సిద్ధమైంది. సరిగ్గా అదే సమయంలో రన్‌వేపై నుంచి మరో పెద్ద విమానం టేకాఫ్ కావడంతో గాల్లో తీవ్రమైన గాలి అలల ఉధృతి (విండ్ టర్బులెన్స్) ఏర్పడింది. దీనివల్ల విమానం బ్యాలెన్స్ తప్పడంతో పైలట్లు ల్యాండింగ్‌ను తాత్కాలికంగా ఆపి మళ్లీ విమానాన్ని పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఈ ప్రక్రియలోనే విమానం తోక భాగం రన్‌వేను గీసుకుంటూ వెళ్లింది.

**విమానం నిలిపివేత**

ఈ ఘటన జరిగిన వెంటనే అధికారులు అలర్ట్ అయ్యారు. ఎయిరిండియా సంస్థ ఈ ఎయిర్‌బస్ ఏ321 విమానాన్ని తదుపరి తనిఖీల కోసం ఎయిర్‌పోర్టులోనే నిలిపివేసింది. దీనివల్ల బెంగళూరు నుంచి తిరిగి ఢిల్లీ వెళ్లాల్సిన ఏఐ2652 ఫ్లైట్‌ను క్యాన్సిల్ చేశారు. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు.

**రంగంలోకి డీజీసీఏ**

ఈ ప్రమాదంపై విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ దర్యాప్తు ప్రారంభించింది. నిబంధనల ప్రకారం దర్యాప్తు పూర్తయ్యే వరకు సదరు పైలట్లను విధుల నుంచి తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఎయిరిండియా గ్రౌండ్ టీమ్స్ ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందిస్తున్నాయి.

# రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్...

జగన్ ప్రెస్ మీట్ చూశాక ఆయనకు 'చీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు' ఇవ్వొచ్చనిపించిందని, ఆయన అద్భుత నటనకు 'భాస్కర్ అవార్డు' గ్యారంటీ అని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, జగన్‌పై, వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత కుటుంబాన్నే కాకుండా, సొంత జిల్లాను, నియోజకవర్గాన్ని కూడా జగన్ మోసం చేశారని ఆరోపించారు.

**జగన్ కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు**

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. తల్లిని, చెల్లిని తరిమేశారని, బాబాయిని లేపేసి మరో చెల్లి కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. "2019లో సొంత బాబాయిని లేపేసింది జగన్. మొదట గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలి వేటు అని బయటకు వచ్చింది. ఆ తర్వాత దొంగ పేపర్‌లో నారాసుర రక్తచరిత్ర అని రాసి చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫోటో వేశారు. కానీ, జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైంది. అందుకే వైసీపీకి ముద్దుగా గొడ్డలి పార్టీ అని పేరు పెట్టాం" అని లోకేష్ అన్నారు. జగన్ నటన చూస్తే తనకే ఆశ్చర్యం వేస్తుందని, బయట ముద్దులు పెట్టి లోపల గొడ్డలి పోట్లు వేయడం ఆయనకు అలవాటని వ్యాఖ్యానించారు. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్ అని, రియల్ ఎస్టేట్ వ్యాపారి దస్తగిరిని జగన్ మేనమామ చంపేసి, తమపై కేసులు పెడతామని బెదిరించారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు కేసులకు భయపడతామా అని ప్రశ్నించారు. కడపలో ఒక పెద్దాయన ఎగిరెగిరి పడుతున్నారని, త్వరలో ఆయన సమయం కూడా వస్తుందని, చట్టాలను ఉల్లంఘించిన వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

**2029 లోగా కడప స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభం**

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడపకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా, ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా అని లోకేష్ ప్రజలను ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే బాధితులను పట్టించుకోలేదని విమర్శించారు. "యువగళం పాదయాత్రలో ఇదే కడప గడ్డపై నేను మిషన్ రాయలసీమను ప్రకటించాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గత రెండేళ్లలో రూ.లక్ష కోట్ల విలువైన పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. 2029 ఎన్నికలలోపు కడప స్టీల్ ప్లాంట్‌లో కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభించే బాధ్యత నేను తీసుకుంటా," అని లోకేష్ హామీ ఇచ్చారు.

**కూటమి మధ్య చిచ్చుకు సైకో బ్యాచ్ కుట్ర**

కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సైకో బ్యాచ్ కుట్రలు పన్నుతోందని లోకేష్ ఆరోపించారు. "జనసేన ముసుగులో మనల్ని, టీడీపీ ముసుగులో జనసేనను ఫేక్ అకౌంట్లలో తిడతారు. మనమంతా అప్రమత్తంగా ఉండాలి. కూటమి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా జగన్ ముఠా కుట్రలను తిప్పికొట్టాలి," అని పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, పల్నాడులో తోట చంద్రయ్య వంటి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు.

**చేసిన మంచిని చెప్పాల్సిన బాధ్యత కేడర్ దే**

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని లోకేష్ తెలిపారు. పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని, దీని కోసమే ఏటా రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకార భరోసా, చేనేత, మరమగ్గాలకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 16 వేల టీచర్ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని, ఉగాదికి 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చామని గుర్తు చేశారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు.

**కార్యకర్తలు ప్రజలతో మమేకం కావాలి**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేందుకు పాస్‌పోర్టు మాత్రమేనని, కార్యకర్తలు ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని మమేకం కావాలని లోకేష్ హితవు పలికారు. టీడీపీ కేడర్‌పై గత పాలకులు పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. "మా చుట్టూ తిరిగితే పదవులు రావు, ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయి. పనిచేసే వారిని గుర్తించడానికే మైటీడీపీ యాప్ తీసుకువచ్చాం" అని తెలిపారు.

**వర్చువల్ మహానాడును విజయవంతం చేయండి**

అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పిలుపు మేరకు ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని లోకేష్ తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో కార్యకర్తలను సమీకరించి మహానాడును విజయవంతం చేయాలని కోరారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన బాధ్యత మరింత పెరిగిందని, తనకు అప్పగించిన ప్రతి పనినీ చిత్తశుద్ధితో చేస్తానని అన్నారు.

**గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండండి**

నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండాలని లోకేష్ గట్టిగా సూచించారు. పార్టీ శాశ్వతమని, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించవద్దని కోరారు. అధికారం వచ్చిందని అహంకారం చూపొద్దని, ప్రజలు ప్రతి కదలికను గమనిస్తున్నారని హెచ్చరించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి 2029లో ఎన్డీఏను గెలిపించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాధవీరెడ్డి కోరినట్లు కడపలోని అర్బన్ పాఠశాలలకు మౌలిక వసతులు, చెరువుల ఆధునీకరణకు నిధులు కేటాయించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**కడపలో మంత్రి నారా లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్**

నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం అనంతరం నారా లోకేష్ 89వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు కులగణన నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. భూనిర్వాసిత కోటాలో నియమితులైన జేపీఏ ఉద్యోగుల సీనియారిటీని యథావిధిగా వన్ టైం బేసిస్ భూ నిర్వాసితుల ప్రాధాన్యత కోటా కింద కొనసాగించాలని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ భూ నిర్వాసిత రైతుల హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పుంగనూరు పట్టణంలోని ప్రమీలా నగర్ లో రోడ్డు ఆక్రమణకు గురైందని, సర్వే నిర్వహించి దారి ఏర్పాటుచేయాలని పట్టణానికి చెందిన హేమాద్రి కోరారు. కడప జిల్లా, పట్టణంలో బలిజ భవనానికి 50 సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు బలిజ కాపులకు ఈడబ్ల్యూఎస్ కింద 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా బలిజ సంక్షేమ సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# జగన్‌పై మంత్రి నాదెండ్ల ఫైర్.. అన్ని విమర్శలకు ఘాటు కౌంటర్

మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దీపం పథకం, మధ్యాహ్న భోజనం నాణ్యత, ప్రత్యేక విమానాల వినియోగం వంటి అంశాలపై జగన్ పూర్తిగా అసత్యాలు, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ అన్ని విమర్శలకు గణాంకాలతో సహా ఘాటుగా సమాధానమిచ్చారు.

**దీపం పథకంపై పారదర్శకంగా ఉన్నాం**

"దీపం పథకం కింద అర్హులైన వారందరికీ గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, దీన్ని కూడా జగన్ రాజకీయం చేయడం దారుణం" అని మనోహర్ అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే నాలుగు విడతలుగా ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు విడతల్లో దాదాపు 3.77 కోట్ల మంది లబ్ధిదారులకు రూ. 3,037 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ప్రస్తుతం ఐదో విడత కొనసాగుతోందని, ఇప్పటికే 48 లక్షల మంది బుక్ చేసుకున్నారని చెప్పారు. "ఇది జగన్ ప్రభుత్వంలో లాగా బటన్ నొక్కే కార్యక్రమం కాదు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈకేవైసీ, ఆధార్ అనుసంధానం ద్వారా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో కోటి 20 లక్షల కనెక్షన్లు ఉన్నా, డబుల్ కనెక్షన్లు, కమర్షియల్ కనెక్షన్లు, అర్హత లేనివి పోగా, అర్హులందరికీ పథకం అందుతోంది" అని స్పష్టం చేశారు.

**మధ్యాహ్న భోజనంపై సవాల్**

డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో పాఠశాలల్లో అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై జగన్ చేసిన విమర్శలను మనోహర్ తిప్పికొట్టారు. "పొరుగు రాష్ట్రాల్లో ఎక్కువ ధర ఉన్నా, మన రైతులు త్యాగం చేసి ప్రభుత్వానికి నాణ్యమైన బీపీటీ, సోనా మసూరి బియ్యాన్ని అందించారు. క్యూఆర్ కోడ్ ట్యాగింగ్‌తో పండించిన రైతు నుంచి పాఠశాలకు చేరే వరకు ప్రతి దశను పారదర్శకంగా ట్రాక్ చేస్తున్నాం. దమ్ముంటే ఏ పాఠశాలకైనా వచ్చి భోజనం నాణ్యతను పరిశీలించాలని జగన్‌కు నేను సవాల్ విసురుతున్నాను" అని అన్నారు.

**హెలికాప్టర్ వాడిన ఘనత జగన్‌ది**

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రయాణాలపై జగన్ చేసిన విమర్శలపై నాదెండ్ల తీవ్రంగా స్పందించారు. "ప్రపంచంలోనే అరుదైన రికార్డు జగన్‌కు ఉంది. ఉండవల్లిలోని తన ఇంటి నుంచి 5 కిలోమీటర్ల దూరంలోని అమరావతికి హెలికాప్టర్‌లో వెళ్లిన మహానుభావుడు ఆయన. తన ఐదేళ్ల పాలనలో స్పెషల్ ఫ్లైట్లు, హెలికాప్టర్ల కోసం రూ. 222 కోట్లు ప్రజాధనం ఖర్చు చేసిన జగన్, ఈరోజు ఇతరులను విమర్శించడం హాస్యాస్పదం" అని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీ పనులకు పార్టీ నిధులతో, వ్యక్తిగత పనులకు తన సొంత సంపాదనతో ప్రయాణిస్తారని, జగన్‌లా కాంట్రాక్టర్లను బెదిరించి ప్రైవేట్ విమానాల్లో తిరగలేదని అన్నారు.

**అమరావతిపై పైశాచిక ఆనందం**

అమరావతి రైతుల త్యాగాన్ని గుర్తించకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను నాదెండ్ల తీవ్రంగా ఖండించారు.

"అమరావతి రైతుల క్షోభను చూసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. రాజధాని కోసం రైతులు పడిన బాధను, ప్రాణత్యాగాలను విస్మరించి మాట్లాడటం జగన్ అహంకారానికి నిదర్శనం. మూడు గీతలు గీస్తే రాజధాని అయిపోతుందనుకోవడం మూర్ఖత్వం. ఐదేళ్లు సీఎంగా పనిచేసిన వ్యక్తి, కనీస సమాచారం లేకుండా బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలి" అని హితవు పలికారు.

# 48.1 డిగ్రీలు... పిడుగురాళ్లలో రాళ్లు పగిలే ఎండ!

ఆంధ్రప్రదేశ్‌లో వేసవి తన ప్రతాపాన్ని తీవ్రస్థాయిలో చూపిస్తోంది. రాష్ట్రం అగ్నిగుండాన్ని తలపిస్తుండగా, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పిడుగురాళ్లలో నిన్న 47.6 డిగ్రీలుగా నమోదైన ఉష్ణోగ్రత, ఇవాళ మరింత పెరిగి 48.1 డిగ్రీలకు చేరింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. ఇక ఇతర ప్రాంతాల్లోనూ భానుడు భగభగమంటున్నాడు. బాపట్ల జిల్లా వేటపాలెం, కృష్ణా జిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా టి.గుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలు, ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నెల్లూరు జిల్లా కావలిలో 46.4 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు 18 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా, 20 జిల్లాల్లోని సుమారు 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వచ్చే సోమవారం వరకు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఇదే విధంగా కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది.

## బ్లాక్ మార్కెట్‌లో SRH vs RCB మ్యాచ్ టికెట్లు..

# నిమిషాల్లో 39 వేల టికెట్లు మాయం.. ఆందోళనలో ఫ్యాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 ఐపీఎల్ సీజన్ ఆల్మోస్ట్ నాకౌట్ దశ నుంచి ప్లే ఆఫ్ స్టేజ్ కి చేరుకుంది. మే 22న (శుక్రవారం) ఉప్పల్‌లో హైదరాబాద్ వర్సెస్ బెంగళూర్ మ్యాచ్ జరగునుంది. SRH తో పాటు RCB కి చివరి లీగ్ మ్యాచ్ కావడంతో భారీ డిమాండ్ ఏర్పడింది. దీంతో టికెట్లు బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఉప్పల్‌లో జరగబోయే RCB వర్సెస్ SRH మ్యాచ్ కు సంబంధించి నిమిషాల్లో 39 వేల టికెట్లు మాయం అవుతున్నట్లు ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో బ్లాక్ టికెట్లపై పోలీసుల స్పెషల్ ఫోకస్ పెట్టారు. బ్లాక్ టికెట్లు అమ్మేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రతి మ్యాచ్ కి అడిషనల్ టికెట్స్ కు ఒక రోజు ముందు బుకింగ్ అవకాశం ఇస్తారు. అయితే ఈ మ్యాచ్ కి అడిషనల్ టికెట్స్ బుకింగ్ కి అవకాశం ఇవ్వలేదని ఫ్యాన్స్ అంటున్నారు. SRH ఫ్రాంచైజ్ కూడా గత మ్యాచ్ ల కంటే ఎక్కువ రేట్లకు టికెట్స్ అమ్మకాలు జరుపుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు ఫ్రాంచైజ్ ధరలు పెంచడం.. మరోవైపు బ్లాక్ టికెట్స్ తో స్టేడియానికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని క్రికెట్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరి మ్యాచ్ కావడం.. స్టార్ క్రికెటర్ విరాట్ రావడం ఇందుకు కారణం అని అభిమానులు చెబుతున్నారు.

# టాస్ గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్..
# గుజరాత్‌తో చావో రేవో పోరులో రుతురాజ్ మైండ్ గేమ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 క్లైమాక్స్ రేసులో భాగంగా అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న 'డూ ఆర్ డై' మ్యాచ్‌లో టాస్ ప్రక్రియ ముగిసింది. కీలకమైన ఈ పోరులో చెన్నై సూపర్ కింగ్స్ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ తీసుకుంది. ఈ పిచ్‌పై ఉండే అదనపు పేస్, బౌన్స్‌ను మ్యాచ్ ఆరంభంలోనే సద్వినియోగం చేసుకోవాలనే ప్లాన్‌తోనే బౌలింగ్ తీసుకున్నట్లు సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు. అయితే ఇక్కడ మంచు ప్రభావం పెద్దగా ఉండదని తెలుస్తుంది.

చెన్నై సూపర్ కింగ్స్ రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. మేము ముందుగా బౌలింగ్ చేయబోతున్నాం.. పిచ్‌పై మంచి పేస్, బౌన్స్ ఉండే అవకాశం ఉంది, దానిని పవర్‌ప్లేలోనే క్యాష్ చేసుకోవాలని అనుకుంటున్నాం.. జట్టులో రెండు మార్పులు చేశాం.. గత కొన్ని మ్యాచ్‌ల్లో ఫలితాలు మాకు అనుకూలంగా రాలేదు, కానీ ప్రాసెస్‌ను నమ్మి సింపుల్‌గా ఆడుతూ మ్యాచ్‌ను మా వైపు తిప్పుకోవడమే మా టార్గెట్ అని గైక్వాడ్ వెల్లడించాడు.

గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. మేము కూడా మొదట బౌలింగ్ చేయాలనుకున్నాం, కానీ ఇక్కడ డ్యూ ఫ్యాక్టర్ పెద్దగా లేదు.. టీమ్‌లోకి సాయి కిషోర్ ప్లేస్‌లో ప్రసిద్ధ్ కృష్ణ వచ్చాడు.. బాల్‌తో మా ఇంటెన్సిటీని ఇలాగే కొనసాగిస్తామని ఆశిస్తున్నాను.. మా పని ఇంకా పూర్తి కాలేదు.. ఇక్కడి నుంచి మరో మూడు మంచి మ్యాచ్‌లు ఆడటంపైనే మా ఫోకస్ పెట్టామని గిల్ పేర్కొన్నాడు.

**ఇరు జట్లు:**

చెన్నై సూపర్ కింగ్స్: సంజు శాంసన్ (వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఉర్విల్ పటేల్, డెవాల్డ్ బ్రెవిస్, శివమ్ దూబే, మాథ్యూ షార్ట్, అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్, స్పెన్సర్ జాన్సన్, ముఖేష్ చౌదరి, గుర్జప్నీత్ సింగ్


గుజరాత్ టైటాన్స్: సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), జోస్ బట్లర్(వికెట్ కీపర్), నిషాంత్ సింధు, వాషింగ్టన్ సుందర్, జాసన్ హోల్డర్, రషీద్ ఖాన్, రాహుల్ తెవాటియా, కగిసో రబడ, అర్షద్ ఖాన్, మహ్మద్ సిరాజ్

# హార్థిక్ జట్టు వాతావరణాన్ని నాశనం చేసిండు.. ముంబై కెప్టెన్‌గా మళ్లీ రోహిత్ శర్మ..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబై: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఐదుసార్లు టోర్నీ విజేత ముంబై ఇండియన్స్ ఈ సీజన్?లో ఘోరంగా విఫలమైంది. హార్ధిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై లీగ్ దశలోనే ఇంటిబాట పట్టింది. ఐపీఎల్?లో మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్?గా పేరున్న ఎంఐ ఇలా దారుణంగా విఫలమవడంపై భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ హాట్ కామెంట్స్ చేశారు. ముంబై కెప్టెన్ హార్ధిక్ పాండ్య జట్టు వాతావరణాన్ని నాశనం చేశాడని అన్నారు. దిగ్గజ బ్యాటర్ రోహిత్ శర్మను తిరిగి కెప్టెన్?గా నియమించాలని ముంబై యాజమాన్యానికి సూచించాడు. అలాగైతేనే ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ బతికి బట్టకడుతుందని అన్నాడు. లేదంటే ముంబై ఇక టైటిల్ గెలవడం కష్టమేనని అభిప్రాయం వ్యక్తం చేశాడు. "గత మూడేళ్లుగా రోహిత్ శర్మ తన కళ్లెదుటే తాను నిర్మించిన సామ్రాజ్యం కూలిపోవడాన్ని చూశాడు. కొన్నిసార్లు డగౌట్‌లో అతని హావభావాల గమనిస్తే అది అర్థం అవుతుంది. వచ్చే సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు సూర్యకుమార్ యాదవ్ లేదా జస్ప్రీత్ బుమ్రాలలో ఎవరో ఒకరు కొత్త కెప్టెన్‌గా ఉంటారని నాకు 200 శాతం నమ్మకం ఉంది. బుమ్రా ఒక ఫాస్ట్ బౌలర్ కాబట్టి అతడు గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సో.. సూర్యకుమార్ యాదవ్‌నే కెప్టెన్?గా ఎంచుకోవాలి. అయితే ముంబైకు 5 టైటిల్స్ అందించిన రోహిత్ శర్మకు తిరిగి కొంత గౌరవాన్ని ఇవ్వడం కోసం అతడిని మళ్లీ కెప్టెన్‌గా తీసుకురావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అతను తిరిగి వస్తే మళ్లీ ఒక మంచి జట్టును నిర్మించగల సత్తా అతనికి ఉంది" అని తివారీ అభిప్రాయం వ్యక్తం చేశాడు.మరో భారత మాజీ క్రికెటర్ మురళీ కార్తీక్ మాట్లాడుతూ.."రోహిత్, సూర్యకుమార్, బుమ్రా వంటి స్టార్ ఆటగాళ్లను కాదని హార్దిక్‌ను కెప్టెన్‌గా చేయాలన్న ముంబై ఇండియన్స్ నిర్ణయం ఎప్పటికీ మంచి ఫలితాలను ఇవ్వదు. ముంబై రిటైన్ చేసుకున్న రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ కాదని బయట నుంచి తీసుకొచ్చిన వ్యక్తికి కెప్టెన్సీ ఇచ్చారు. ఈ నిర్ణయం కచ్చితంగా జట్టు వాతావరణాన్ని దెబ్బ తీస్తోంది. పరిస్థితి ఏదైనప్పటికీ ఈ నిర్ణయంతో సీనియర్ ఆటగాళ్లు ఒకింత నిరాశకు గురవుతారు" అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

# కమ్‌బ్యాక్ కాదు గేమ్ ఛేంజర్... మిరాయ్ సీక్వెల్‌లో సర్ప్రైజ్ రోల్!



నేహా శెట్టి యొక్క అద్భుతమైన కొత్త లుక్ హృదయాలను దోచింది



టాలీవుడ్ యంగ్ హీరో తేజా సజ్జా, డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లో వచ్చిన అడ్వెంచరస్ ఫిల్మ్ 'మిరాయ్' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి క్రేజ్ క్రియేట్ చేసిందో మనందరికీ తెలిసిందే. ఈ సినిమా ఇచ్చిన భారీ బూస్ట్‌తో ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా అప్పుడే పార్ట్-2 పనులను కూడా మొదలుపెట్టేసింది. అయితే, ఈ సీక్వెల్‌లో టాలీవుడ్ భల్లాలదేవుడు రానా దగ్గుబాటి ఒక పవర్‌ఫుల్ సర్ప్రైజ్ రోల్‌లో కనిపించబోతున్నారనే న్యూస్ ఇప్పుడు ఫిలిం నగర్లో హాట్ టాపిక్‌గా మారింది.

### రిజల్ట్ రాకుండానే పార్ట్-2 ప్లాన్:

సాధారణంగా ఒక సినిమా విడుదలైన తర్వాత దాని కలెక్షన్లు, ప్రేక్షకుల స్పందనను బట్టి సీక్వెల్‌పై నిర్ణయం తీసుకుంటారు. కానీ 'మిరాయ్' మేకింగ్ దశలోనే ఇచ్చిన కాన్ఫిడెన్స్‌తో.. స్క్రిప్ట్ వర్క్ పూర్తి కాగానే ప్రొడ్యూసర్స్ వెనకాడకుండా భారీ బడ్జెట్‌తో వెంటనే పార్ట్-2 ని పట్టాలెక్కించారు. ఇక హీరో తేజా సజ్జా, డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేనిల టాలెంట్ పైన, కథ పైన ఉన్న నమ్మకంతోనే మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

### వైజాగ్‌లో సీక్రెట్ 'సైలెంట్ ఆపరేషన్:

ఈ రోజుల్లో ఏ చిన్న సినిమా షూటింగ్ జరిగినా సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు లీక్ అయిపోవడం కామన్ అయిపోయింది. కానీ 'మిరాయ్ 2' టీమ్ మాత్రం చాలా జాగ్రత్త పడుతోంది. ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వకుండా, ఎంతో సీక్రెట్‌గా వైజాగ్‌లో కొన్ని కీలకమైన సీన్స్ షూట్ చేయడం విశేషం. ఇక సినిమాలోని సర్ప్రైజ్ ఎలిమెంట్స్ ముందే లీక్ అవ్వకుండా ఉండడానికే ఈ సైలెంట్ ఆపరేషన్ నడుపుతున్నారు.

### 'మార్వెల్' స్టైల్‌లో టాలీవుడ్ కొత్త అడుగు:

హాలీవుడ్ మార్వెల్ సినిమాల్లో టైటిల్ కార్డ్స్ పడ్డాక ఎండ్-క్రెడిట్ సీన్స్‌లో సీక్వెల్‌కు సంబంధించిన హింట్స్ ఇవ్వడం చూస్తుంటాం. ఇక టాలీవుడ్‌లో ఈ ట్రెండ్‌ను 'మిరాయ్' టీమ్ చాలా పక్కాగా వాడుకుంది. సినిమా థియేటర్లలో ఎండ్ కార్డ్స్ పడే సమయంలోనే రానా క్యారెక్టర్‌ను గ్లింప్స్ రూపంలో పరిచయం చేసి, అఫీషియల్ అనౌన్స్‌మెంట్ లేకుండానే పార్ట్-2 కి హైప్ తెచ్చిన సరికొత్త స్ట్రాటజీ ఇది.

### రానా ఎంట్రీతో మారిన సినిమా రేంజ్:

గత కొంతకాలంగా రానా దగ్గుబాటి తెలుగు సినిమాలకు దూరంగా ఉంటూ, కథల ఎంపికలో చాలా సెలెక్టివ్‌గా మారారు. ఆయన సోలో సినిమాలు చేయడం పక్కన పెట్టి, కేవలం క్యారెక్టర్ డ్రివెన్ అండ్ పవర్‌ఫుల్ రోల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక అలాంటి రానా.. 'మిరాయ్' ఎండ్ క్రెడిట్స్‌లో ఇచ్చిన హింట్‌కు కనెక్ట్ అయి, ఇప్పుడు ఈ సీక్వెల్‌లో ఒక క్రేజీ రోల్ చేయడానికి డిస్కషన్స్ జరపడం సినిమా రేంజ్‌ను మార్చేసే అతిపెద్ద కొత్త పాయింట్. రానా లాంటి ఒక వర్సటైల్ యాక్టర్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడం కేవలం కమ్‌బ్యాక్ మాత్రమే కాదు.. సినిమా స్థాయిని పెంచే పెద్ద 'గేమ్ ఛేంజర్' అని చెప్పొచ్చు. ఇక హాలీవుడ్ రేంజ్ స్క్రీన్ ప్లే స్ట్రాటజీలతో, రానా సర్ప్రైజ్ రోల్‌తో రాబోతున్న 'మిరాయ్ 2' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



ప్రగ్యా నాగ్రా కలలు కనే తెల్లని దుస్తులలో అందాన్ని ప్రసరిస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com